తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
08, జూలై, 2026

# ఖరీఫ్ పంటలపై కారు మబ్బులు



- మొలకెత్తని విత్తనాలు
- వాడిపోతున్న పత్తి, కంది మొలకలు
- జాడలేని నైరుతి రుతుపవనాలు
- కానరాని వర్షాలు... అసాధారణంగా ఉష్ణోగ్రతలు
- తల్లడిల్లుతున్న రైతన్న
- కరుణించని వరుణుడు


**కోహిర్, జులై 7 (జనంసాక్షి):** ఖరీఫ్ పంటల సాగు సంక్షోభంలో చిక్కుకుంది.. జిల్లాలో అడపాదడపా కురిసిన వర్షాలతో రైతులు వివిధ ఖరీఫ్ పంటల సాగుకు విత్తనాలు వేసుకున్నారు... చాలా ప్రాంతాల్లో రైతులు వేసిన విత్తనాలు మొలకెత్తలేదు.. కొన్ని ప్రాంతాల్లో భూమిలో తేమశాతం అధికంగా ఉండడంతో విత్తనాలు మొలకెత్తినా వర్షాలులేక వాడిపోతున్నాయి.. కొందరు రైతులు రెండుమార్లు విత్తనాలు వేసినా మొలకెత్తకపోవడం గమనార్హం.. జహీరాబాద్ నియోజకవర్గంలో ఖరీఫ్ పంటలసాగు పరిస్థితి ఇదే విధంగా ఉంది.. వర్షాలను మోసుకొచ్చే నైరుతి రుతుపవనాల జాడలేకపోవడంతో ఖరీఫ్ సాగు ఇబ్బందుల్లోకి జారుకుంది.

అన్నదాత లను వరుణుడు కరుణించడం లేదు. వానాకాలం సాగుకు సన్నద్ధమైన రైతన్నలు వర్షాలు కురవక, నేల తడవక ఆందోళన చెందుతున్నారు. సకాలంలో విత్త నాలు పొలాలో విత్తకపోతే పంట పండక నష్టపోయే అవకాశముంది. వర్గాలులేని కారణంగా పట భూముల్లో పూర్తిగా తేమ శాతం క్షీణిస్తుంది. వానాకా లంలో ఎల్నినో ప్రభావం అన్నదాతలకు శాపంగా మారింది. కోహిర్ వ్యవసాయ డివిజన్ పరిధిలో తొలకరి వర్షం మురిపించినా పంటలకు సరిపడా కురువలేదు. పగటి వేళల్లో ఉష్ణోగ్రతలతో పాటు వేడి గాలుల తీవ్ర పెరగడంతో భూమిలో తేమశాతం తగ్గి విత్తనాలకు విత్తేందుకు అవకాశం లేకుండా పోతోంది. అక్కడక్కడ తొలకరి తో విత్తిన పత్తి, వేరు సోయ బిందు పంటలు వ్యర్థం కానున్నాయని రైతులు వాపో తున్నారు.మృగశిర ముగుస్తున్నా చినుకు జాడలేదు.మృగశిరకార్తె వచ్చిందంటే పల్లె సీమల్లో రైతులు విత్తనాలు విత్తుతూ బిజీగా కనబడుతుంటారు.

కమ్ముకున్న మేఘాలు అలాంటిది మృగశిరకార్తె విచ్చి నెల రోజులు గడిచినా చేలల్లో రైతుల సందడే కనిపించడం లేదు. ఐదేళ్లలో పోలిస్తే గతేడాది ఎక్కువ వర్షాపాతం నమోదైంది. గతేడాది సాధారణ వర్షాపాతం 800మిల్లీ మీటర్లకు గానూ 1306 మిల్లీమీటర్ల వర్గం పడి భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. ఈసారి కూడా జూలై, ఆగస్టులో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావ రణ శాఖ చెప్పడం జరిగింది కోహిర్ నియోజకవర్గ రైతులు వందల ఎకరాలలో వివిధ ఖరీఫ్ పంటలను సాగు చేశారు.. ప్రస్తుతం రైతులంతా వర్షాల కోసం ఆకాశంవైపు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# గర్భిణుల ఆరోగ్యంతో చెలగాటం!

- పౌష్టికాహారం పేరుతో పాడైన గుడ్ల పంపిణీ
- ఎస్ఆర్ఐ సర్వే పేరుతో మరికొన్ని కేంద్రాల్లో నిల్వ..పంపిణీకి బ్రేక్..
- మహమ్మదాబాద్ మండలంలో అంగన్వాడి కేంద్రాలపై గర్భిణుల ఆగ్రహం





**మహమ్మదాబాద్,జూలై 02 (జనంసాక్షి):**
గర్భిణులు,చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ లక్ష్యం నీరుగారుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. మహమ్మదాబాద్ మండలం లోని గాధిర్యాల్ గ్రామం-2 అంగన్వాడి కేంద్రంలో గర్భి ణులకు పంపిణీ చేసిన గుడ్లు కుళ్లిపోయిన ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మూడు రోజుల క్రితం గర్భి ణులకు పంపిణీ చేసిన గుడ్లను సోమవారం పరిశీలించగా అవన్నీ పూర్తిగా కుళ్లిపోయినట్లు గుర్తించారు.

**కుళ్లిపోయిన గుడ్లు ఉడకబెట్టి చెత్తకుప్పల్లో..**

గాధిర్యాల్ గ్రామంలో రెండవ అంగన్వాడి కేంద్రంలో కుళ్లిపోయిన గుడ్లు ఉడికించి చెత్తకుప్పలో పడేశారు. గర్భి ణులకు పోషకాహారం అందించాల్సిన చోట కుళ్లిపోయిన గుడ్లు పంపిణీ చేయడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

**కుళ్లిపోయిన గుడ్లు గర్భిణీలు తింటే ఆరోగ్యం ఏమవుతుంది...**

గర్భిణుల ఆరోగ్యం,గర్భంలో పెరుగుతున్న శిశువు ఎదుగుదల దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేకంగా గుడ్లు,ఇతర పౌష్టికాహార పదార్థాలను అందిస్తోంది.అయితే నాణ్యతను పరిశీలించకుండా పంపిణీ చేయడంపై గర్భిణులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి కుళ్లిపోయిన గుడ్లు తింటే మా ఆరోగ్యం,పుట్టబోయే బిడ్డ పరిస్థితి ఏమవుతుంది.ఏదైనా అపశృతి జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారు?అంటూ..ఆవేదన వ్యక్తం చేశారు.

**కొన్ని అంగన్వాడి కేంద్రాలలో గుడ్లు పంపిణీ చేయకుండా నిలువచేసి ఉంచిన సిబ్బంది...**

చౌదర్‌పల్లి పెద్దతండ అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు పంపిణీ చేయాల్సిన గుడ్లను పంపిణీ చేయకుండా నిల్వ చేసి ఉంచారు.సమయానికి పంపిణీ చేయకపోవడంతో గుడ్లు పాడయ్యే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గర్భిణులు,చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా సంబంధిత అధికారులు వెంటనే అన్ని అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి,కుళ్లిపోయిన గుడ్ల అంగన్వాడి కేంద్రాలకు సరపరచేస్తున్న వారిపై చర్యలు ఉన్నత అధికారులు తీసుకోవాలి.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా కఠిన పర్యవేక్షణ అవసరమని ప్రజలు కోరుతున్నారు.

**మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటాం..**

సెంటర్ సూపర్వైజర్ పద్మనీ జనంసాక్షి పత్రిక వివరణ కోరగా మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా అంగ న్వాడీ కేంద్రాలకు గుడ్లు సరఫరా చేస్తున్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. కుళ్లిపోయిన గుడ్లు గర్భిణుల కు పంపిణీ చేయకుండా గుడ్లు సరఫరా చేసే వారికి పంపించి.వెంటనే అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేస్తాం.

# దర్జాగా... కబ్జా

- న్యూ హున్నాపూర్ పరిధిలో సర్వే నంబర్ 24 పై కబ్జా ఆరోపణలు
- నోటీసులతోనే సరిపెడుతున్న అధికారులు
- చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం విఫలం






**సంగారెడ్డి బ్యూరో, జూలై 6 (జనంసాక్షి):**
విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్న రెవెన్యూ అధి కారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణ లు వెల్లువెత్తుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో కబ్జాదారులు అక్రమంగా భూ కబ్జాకు పాల్పడుతున్నారు. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతం కూడా కాదు. అ జిల్లాలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం మారినా ఆక్రమణలకు అడ్డుకట్ట పడడం లేదు. ప్రభుత్వ భూము లకు రక్షణ కల్పించాల్సిన అధికారులు మిన్నకుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ తాతంగం అంతా సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం న్యూ హున్నాపూర్, శివంపేట శివారులో భూ కబ్జా జరుగుతుంది. అయినా అధికారుల్లో మాత్రం చలనం లేదు. పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న నోటీసులతోనే సరిపెట్ట డం గమనార్హం.

**వివరాల్లోకి వెళ్లితే......**

సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం న్యూ హున్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శివంపేట శివారులో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.సర్వే నంబర్ 24లోని ప్రభుత్వ భూమిపై కొందరు వ్యక్తులు యథేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడుతూ ఫెన్సింగ్‌లు,నిర్మాణాలకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.విషయం సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా కేవలం నోటీసులతోనే సరిపెడు తున్నారని, ఆక్రమణలను అడ్డుకునే చర్యలు మాత్రం కని పించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూముల రక్షణలో రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వినిపిస్తు న్నాయి. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, సకాలంలో చర్యలు తీసుకోక పోవడంతో కబ్జాదారులు మరింత రెచ్చిపోతున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు జోక్యం చేసుకుని సర్వే నంబర్ 24లోని భూమిపై సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణలు నిజమైతే వెంటనే తొలగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసు కోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**పరిరక్షణ చర్యలేవీ?**

ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ఈ నేపథ్యంలోనే ఆక్రమణలు ఊపందుకుంటున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా చర్యలు తీసుకోకుంటే మరింత ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమయ్యే అవకాశం ఉందంటున్నారు. కళాశాల చుట్టూ ఉన్న ప్రభుత్వ భూముల చుట్టూ కంచె ఏర్పాటుచేసి హెచ్చరిక బోర్డులు పెట్టాల్సి ఉంది.

**నా ఇంటి స్థలాన్ని కబ్జా చేశారు...లస్కరి శాంత కుమారి బాధితురాలు**

కులాంతర వివాహం చేసుకున్న తనకు 2008లో అప్పటి విద్యా శాఖ మంత్రి, ప్రస్తుత వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతులమీదుగా శివంపేట శివారు సర్వేనెంబర్ 24 ప్రభుత్వ భూమిలో 0.3 మూడు సెంట్లు ఇచ్చారు.అన్ని చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ నా ఇంటి స్థలాన్ని కొందరు అక్రమంగా కబ్జా చేయడమే కాకుండా వడ్డే రాములు,దుర్గమ్మ ఇల్లు నిర్మించారు.దీనిపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేస్తే నోటీసులు ఇచ్చి సరి పెట్టారు.

# ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం...సహ చట్టం

**- సమాచారాన్ని అడగడం పౌరుల హక్కు**

**- అదనపు కలెక్టర్ మధు మోహన్**



గద్వాల నడిగడ్డ,జూలై 7 (జనంసాక్షి); సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం వంటిదని, సమాచారాన్ని అడగడం పౌరుల హక్కు అని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధుమోహన్ అన్నారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సహచట్టం జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ ప్రతి మూడు నెలలకోసారి ఆయా శాఖల వారీగా వచ్చిన సహ చట్టం దరఖాస్తు లు, వాటి పరిష్కారం, ఏ స్థాయిలో ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయనే తదితర అంశాల గురించి రాష్ట్ర సహ చట్టం కమిషన్‌కు నివే దిక పంపించాల్సి ఉంటుందన్నారు. ఆయా శాఖల అధికారులు నిబంధనలను అనుస రించి పౌరులు అడిగే సమాచారాన్ని ఇవ్వ వచ్చని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కా రానికి తమవంతుగా కృషిచేసే కొంతమంది పౌరులు వివిధ శాఖల సమాచారాన్ని అడుగుతుంటారని, సంబంధిత అధికారులు పౌరుల హక్కులకు భంగం కలగకుండా నిర్దేశిత గడువులోగా సమాచారాన్ని ఇవ్వాల్సిం దిగా ఆదేశించారు. పౌరులకు మన బాధ్యత గా చేస్తున్న సేవలపై ప్రతి ఒక్క అధికారి ఆత్మవలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం సమాచార హక్కు చట్టంలోని వివిధ సెక్షన్ల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే వివిధ శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కా రం, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ఆర్టిఐ సెక్షన్ పర్యవేక్షకులు సరిత రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో మాజీ గవర్నర్ దత్తాత్రేయ ఆత్మీయ పరామర్శ



జడ్చర్ల, జూలై 7 (జనంసాక్షి): ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో కార్యక్రమానికి వెళ్తూ మార్గమధ్యంలో జడ్చర్లలో ఆగిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తన చిరకాల మిత్రుడు మంచేన గుండేరావుని మంగళవారం వారి నివాసంలో కలిసి ఆప్యాయంగా పరామర్శించారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో మీసా చట్టం కింద అరెస్ట్ అయి, చంచల్‌గూడ జైలులో కలిసి గడిపిన నిర్బంధ రోజులను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నాటి పోరాటంలో ఏర్పడిన స్నేహబంధం నేటికీ కొనసాగుతుండటం ఎంతో ఆనందంగా ఉందని దత్తాత్రేయ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుండే రావుని శాలువాతో సత్కరించి, ఆయన దేశభక్తిని, విలువల పట్ల ఉన్న అంకితభావాన్ని కొనియాడారు. 83 ఏళ్ల వయస్సులోనూ ఆయన ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అందరికీ ఆదర్శమని దత్తాత్రేయ ప్రశంసించారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు ఎడ్ల అమర్నాథ్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాపోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ సీతారాం జోహార్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ముచ్చర్ల కృష్ణయ్య, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు చంద్రయ్య, కిసాన్ మోర్చా నాయకులు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి మున్సిపల్

## చరిత్రలో రికార్డు.. చికెన్ వేస్టేజ్ వేలం రూ.32.52 లక్షలకు



వనపర్తి బ్యూరో, జూలై 7 (జనంసాక్షి): వనపర్తి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన చికెన్ వేస్టేజ్, జంతు వధశాల (స్లాటర్ హౌస్), పశువుల సంత నిర్వహణ హక్కుల కోసం బహిరంగ వేలం పాటను నిర్వహించారు. వనపర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి లత, వైస్ చైర్మన్ మధు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలం పాటలో చికెన్ వేస్టేజ్ నిర్వహణ హక్కులు అత్యధికంగా రూ.32,52,000కు ఎస్. వెంకటయ్య (తండ్రి ఎస్. లక్ష్మయ్య) దక్కించుకున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే హక్కు రూ.15.50 లక్షలకు దక్కగా, ఈసారి దాదాపు రెండింతలకుపైగా ధర పలకడం వనపర్తి పురపాలక సంఘ చరిత్రలోనే రికార్డుగా నిలిచిందని అధికారులు తెలిపారు. ఈ వేలం ద్వారా పురపాలక సంఘానికి గణనీయమైన ఆదాయం సమకూరనుంది. అదేవిధంగా జంతు వధశాల (స్లాటర్ హౌస్) నిర్వహణ హక్కులు రూ.1,08,900కు గోర్ల జగన్నాథం దక్కించుకున్నారు. పశువుల సంత (వారపు సంత) నిర్వహణ హక్కుల వేలాన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు పురపాలక కమిషనర్ నిరంజన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్, కౌన్సిలర్ పాకనాటి కృష్ణ, పరశురాం, ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై లైంగిక దాడి.. నిందితుడికి 10 ఏళ్ల కఠిన జైలుశిక్ష

**- రూ.10 వేలు జరిమానా - నేరస్తునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు**



గద్వాల నడిగడ్డ, జూలై 7(జనంసాక్షి); మైనర్ బాలికపై బలాత్కారం చేసిన కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగారా జైలు శిక్ష, 10,000/- రూపాయాల జరిమాన విధిస్తూ స్పెషల్ సెషన్స్ జడ్జ్ కం-ఫోక్సో కోర్టు గద్వాల జడ్జ్ వి.శ్రీనివాస్ మంగళవారం తీర్పును వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. వడ్డేపల్లి మండలంలో ఒక గ్రామమునికి చెందిన, ఒక మైనర్ బాలిక తల్లి 01 జనవరి 2021 న శాంతినగర్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి అదే రోజున మైనర్ అయిన తన కూతు రుపై వడ్డేపల్లి మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నడిపి తిమ్మప్ప అను అతను బలాత్కారం చేసి అత్యాచారం చేసినట్టు పిర్యాదు ఇవ్వగా అప్పటి శాంతినగర్ ఎస్సై శ్రీహరి కొండ కేసు నమోదు చేయడం జరిగింది. అప్పటి సిఐ. జె. వెంకటేశ్వర్లు పై నేరస్థుడిని రిమాండ్ పంపి, విచారణ పూర్తి కోర్టులో చార్జిషీట్ వెయ్యడం జరిగింది. కోర్టులో ట్రయల్స్ నడుస్తున్న సమయంలో జిల్లా అదనపు ఎస్పీ కె.శంకర్ ఆదేశాల మేరకు డి.ఎస్పి. వై.మొగిలయ్య పర్యవేక్షణలో, శాంతినగర్ సిఐ శంకర్, నాగశేఖర్ రెడ్డి, గద్వాల భరోసా కేంద్రం బృందం సాక్షులను పకడ్బందీగా బ్రీఫింగ్ చేసి తగిన చర్యలు తీసుకొని నేరస్తులను కోర్టులో ప్రవేశపెట్టగా పూర్వ పరలను విన్న స్పెషల్ సెషన్స్ జడ్జ్ కం- ఫోక్సో కోర్టు గద్వాల, జడ్జ్ వి.శ్రీనివాస్ నిందితుడుకి 10 సంవత్స రాల కఠిన కారాగర శిక్ష జైలు శిక్ష, 10,000/- వేల రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్టులో నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన అప్పటి ఐ.ఓ. లు శ్రీహరి కొండ ఎస్సై, జె వెంకటేశ్వర్లు సిఐ, ప్రస్తుత గద్వాల డి. ఎస్పీ మొగిలయ్య, శాంతినగర్ సిఐ శంకర్, శాంతినగర్ ఎస్సై నాగ శేఖర్ రెడ్డి, అడిషనల్ పిపి. కె.విజయ్ కుమార్, గద్వాల భరోసా కేంద్రం బృందం, కోర్టు డ్యూటీ అధికారులు ఎస్సై జిక్కి బాబు, హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా, డ్యూటీ కానిస్టేబుల్ గౌస్ పీర్‌లను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు అభినందించారు.

## ఘనంగా వెల్దండ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్టరామ్ రెడ్డి జన్మదిన వేడుకలు




వెల్దండ, జూలై 07 (జనంసాక్షి): వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట రాంరెడ్డి జన్మదిన వేడుకలు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, కల్వకుర్తి మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సత్యం మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి,ల ఆధ్వర్యంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకొని కేక్ కట్ చేసి, శాలువాలతో సన్మానించి, బాణసంచాలు కాల్చి ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తుర్ ఆంజనేయులు గౌడ్, తిరుమల రావు,భాను ప్రకాష్ గౌడ్,పోలే అశోక్, వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, మాజీ ఎంపీటీసీ లింగం, కొట్ర మాజీ ఎంపీటీసీ రాములు, అంజి మాస్టర్, జంగిలి యాదగిరి, జంగిలి ఆనంద్, ప్రవీణ్, తుంగ శీను. టైలర్ వెంకటయ్య, మండల ఉపసర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు, వార్డు సభ్యులకు, పోలే అంజయ్య, పకాడి జగదీశ్వర్, రామస్వామి, మహేష్,బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవునికి నైవేద్యం లేదు భూమికి వేలం లేదు : ఎత్తం కృష్ణయ్య

**- దేవుని భూములను వెంటనే వేలం వేయాలి**

**- సంవత్సరాలనుండి ఒకే కుటుంబం సాగు చేస్తున్న పట్టించుకోని అధికారులు**

**- ఎండోమెంట్ అధికారికి వినతి పత్రం ఇచ్చిన గ్రామస్తులు**



వీపనగండ్ల, జూలై 8 (జనంసాక్షి): వీపనగండ్ల మండలంలో శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం 30ఎకరాల భూమి ఉన్న స్వామివారికి ధూప దీప నైవేద్యం నోచుకోవడం లేదు అని భూమిని ఒకే కుటుంబా నికి చెందినవారు దాదాపు చాలా సంవత్సరాల నుండి సంవత్సరాల నుంచి సాగు చేస్తున్న గుడికి ఒక రూపాయి కూడా ఇవ్వడం లేదు అని జిల్లా ఎండోమెంట్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎత్తం కృష్ణయ్య మాట్లాడుతూ ఒకే కుటుంబం చాలా సంవత్సరాల నుండి దేవుని మాన్యం సాగు చేయడం వలన గుడికి ఆదాయం లేకపోవడంతో స్వామివారు గుడి తలుపులు మూతపడే పరిస్థితి ఏర్పడింది అన్నారు. శ్రీచెన్నకేశవ స్వామికి ధూప దీప నైవేద్యం లేని పరిస్థితి ఏర్పడింది అని అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని ఉన్నట్లు దేవునికి భూములు ఉన్న ఆదాయం లేకపోవడంతో దేవుడికి దీపం పెట్టే దిక్కు లేదని అన్నారు. గత కొంతకాలంగా కొందరు ఉన్నత వర్గానికి చెందినవారు దేవుని భూమికి వేలం వెయ్యకుండా రాజకీయ పలుకుబడితో అడ్డుకుంటున్నారు అని విమర్శించారు. అక్రమంగా సాగు చేసుకుంటున్న వ్యక్తులు మాకు ఎండోమెంట్ అధికారుల నుంచి మాకు బలం ఉంది మమ్మల్ని గ్రామ స్తులు ఏమి చేయలేరు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని అన్నారు. గ్రామ ప్రజలు అందరూ ఒక్కటై ఉద్యమిం చక ముందే జిల్లా ఎండోమెంట్ అధికారులు భూమికి వేలంపాట వేయాలని సలహా ఇచ్చారు. ప్రస్తు తం దేవుని మాన్యాన్ని సాగు చేస్తున్న వ్యక్తులు అర్హులు కారని 2008 సంవత్సరంలో కోర్టు తీర్పు ఇచ్చినట్లు గుర్తు చేశారు. కోర్టు తీర్పు ప్రకారం బహిరంగ వేలం పాట వేయడం జరిగింది అన్నారు. మళ్లీ ఇప్పుడు ఎండోమెంట్ అధికారులు బహిరంగ వేలంపాట వేయకుండా గ్రామ ప్రజలు ఎస్సీ బీసీ మైనార్టీ వాళ్ళు ఐదు లక్షలు ఇస్తామంటే దేవుని మన్యం భూమి వేలం వేయకుండా ఉన్నత వర్గానికి చెందిన వారికే మీరే చేసుకోండి అని కమిషనర్ చెప్పడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. గ్రామ ప్రజలు గతంలో ఎండోమెంట్ అధికారులకు కార్యాలయం ముందు ధర్నా చేసి అధికారులకు వినతి పత్రం అందించారు. భూములకు వేలంపాట నిర్వహించకపోతే లేనియెడల కలెక్టర్ కార్యాలయం ముందు హైదరాబాదులోని కమిషనర్ రైట్ ప్రజాభవన్‌లో ధర్నా చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎత్తం కృష్ణయ్య, ఆంజనేయులు, ముత్యాలు, చిన్ని కృష్ణ,గడ్డల రాముడు, దయ్యపురాజు,ఎత్తం విష్ణు, నక్క నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాపురంలో ఉచిత లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం



**కేటీదొడ్డి, జూలై 07(జనంసాక్షి):** మండలంలోని సుల్తానాపురం గ్రామపంచాయతీ పరిధిలో పాడిపశువులకు ముద్ద చర్మవ్యాధి (లంపి స్కిన్ వ్యాధి) రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ సిబ్బంది రైతులకు లంపి స్కిన్ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు మరియు టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పశువుల్లో జ్వరం, చర్మంపై గడ్డలు లేదా ఇతర అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప పశువైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సబార్డినేట్ మోహన్ బాబు, గోపాలమిత్ర గోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కె.కావేరి మల్లికార్జున్, ఉప సర్పంచ్ మల్లమ్మ గ్రామానికి చెందిన పాడి రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా MRPS ఆవిర్భావ దినోత్సవ వేడుక

**అడ్డాకుల, జులై 7 (జనంసాక్షి):** అడ్డాకుల మండల కేంద్రంలో,మండల నాయకులు మునగాల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేయడం జరిగింది.MRPS 32 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటాలు చేస్తూ ఎన్నో విజయాలను సంధించింది అన్నారు, MRPS పోరాట ఫలితంగానే,ఎస్సీ వర్గీకరణ జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల MRPS నాయకులు సుదర్శన్, రాజేష్, ప్రేమ్ కుమార్, శ్రీకాంత్, ప్రవీణ్, బాలరాజు, రమేష్, ప్రసాద్, దేవదానం, దేవన్న, సోలమన్, చంద్రయ్య, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని ఏవో అనూష

**శ్రీరంగాపూర్, జూలై 7 (జనంసాక్షి):**శ్రీరంగాపూర్ మండలంలోని రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారి అనూష (ఇూ) కీలక సూచనలు చేశారు. మండలంలో ఇంకా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయని రైతులు వెంటనే తమ సమీప మీసేవ కేంద్రం లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయని రైతులకు ప్రభుత్వం అందించే వివిధ వ్యవసాయ సంక్షేమ పథకాల ప్రయోజనాలు వర్తించకపోవచ్చని తెలిపారు. అలాగే యూరియా యాప్‌లో రైతుల వివరాలు కనిపించాలన్నా ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. అందువల్ల పెండింగ్‌లో ఉన్న రైతులందరూ ఎలాంటి ఆలస్యం చేయకుండా సకాలంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎ ఓ అనూష విజ్ఞప్తి చేశారు.

## ప్రతిభకు పబ్లిక్ క్లబ్ చేయూత

- **ఐఐఐటీ విద్యార్థినికి రూ.28 వేల ఆర్థిక సాయం**
- **ఉన్నత విద్యకు అండగా నిలిచిన పబ్లిక్ క్లబ్ కార్యవర్గం**



**అచ్చంపేట, జులై 7 (జనంసాక్షి):** పట్టణానికి చెందిన ప్రతిభావంతురాలు, నిరుపేద విద్యార్థిని రింగు కావ్య శ్రీ తండ్రి రింగురవి ఉన్నత విద్యాభ్యాసానికి అచ్చంపేట పబ్లిక్ క్లబ్ చేయూత నిచ్చింది. పదో తరగతిలో 563 మార్కులతో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన రింగు కావ్యశ్రీ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్ బాసర క్యాంపస్‌లో ఐఐఐటీ సీటు సాధించడం పట్ల క్లబ్ కార్యవర్గం అభినందనలు తెలిపింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆమె ఉన్నత విద్య కొనసాగింపులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించిన పబ్లిక్ క్లబ్ కార్యవర్గం సమావేశంలో విద్యార్థినికి క్లబ్ తరఫున రూ. 10,000 ఆర్థిక సహాయం అందించాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. అదనంగా, కార్యవర్గ సభ్యులు తమ వ్యక్తిగత విరాళాల రూపంలో మరో రూ. 18,000 అందజేయడంతో మొత్తం రూ. 28,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు అంగిరేకుల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి కనోజు మనోహర్ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతిభకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఈ సహాయం అందించామని తెలిపారు. సమాజంలో ఉన్న దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు కూడా ఇలాంటి ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యవర్గ సభ్యుల సేవాభావం, ఉదారత పట్ల క్లబ్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయాన్ని పట్టణ ప్రముఖులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు అభినందించారు.

# మట్టి రోడ్డు.. అవస్థలు మాత్రం ప్రజలవి!

- **జీడిపల్లి తాండలో అధ్వాన్నంగా రహదారి**
- **వర్షాలకు బురదమయంగా జీడిపల్లి తండా రహదారి**
- **రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు**



**కల్వకుర్తి,జూలై 7,(జనం సాక్షి):** కల్వకుర్తి మండలం జీడిపల్లి తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని అంతర్గత రహదారుల దుస్థితి గ్రామస్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. గ్రామంలోని ప్రధాన రహదారి, వీధులతో కలిపే రహదారులు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. గ్రామంలోని పలు వీధుల్లో మట్టి రోడ్లు బురదమయంగా మారడంతో ప్రజలు నడిచి వెళ్లేందుకు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతుండగా, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు, మహిళలు నిత్యావసర పనుల కోసం బయటకు రావడానికి తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారు.వర్షపు నీరు రహదారులపై నిల్వ ఉండటంతో దోమలు, క్రిమికీటకాలు పెరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వంటి వాహనాలు గ్రామంలో చేరుకోవడంలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. జీడిపల్లి తాండ గ్రామపంచాయతీ పరిధిలో దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతు చేసి,శాశ్వత రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "రహదారి నిర్మాణం చేపట్టాలి" గ్రామంలో పలు వీధులు అధ్వాన్నంగా మారాయి. వర్షం పడితే పరిస్థితి మరింత కష్టంగా మారుతోంది. ప్రజల ఇబ్బందులను గుర్తించి రహదారి నిర్మాణ పనులు చేపట్టాలి.



ఎస్ పాండు నాయక్
2వ వార్డు సభ్యులు

**సభావత్ శ్రీనునాయక్ గ్రామస్తులు, జీడిపల్లి తాండ**

"ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు". చిన్నారులు, వృద్ధులు, మహిళలు ప్రతిరోజూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్డుపై వర్షపు నీరు నిల్వ ఉండటంతో గ్రామంలో అసౌకర్యకర పరిస్థితులు నెలకొంటున్నాయి.సమస్యను త్వరగా పరిష్కరించాలి.

# నాణ్యమైన పాల సేకరణపై అవగాహన సదస్సు

**జడ్చర్ల, జూలై 7 (జనంసాక్షి):** జడ్చర్ల మండల పరిధిలోని పెద్ద ఆదిరాల గ్రామంలో బి.ఎమ్.సి.యు అధ్యక్షులు రామలింగారెడ్డి ఆధ్వర్యంలో పశు వైద్య, పశుసంవర్ధక శాఖ, తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య (విజయడైరీ) మహబూబ్ నగర్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం పాడి రైతులకు నాణ్యమైన పాల సేకరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శివానంద స్వామి, విజయ డైరీ డి.డి సత్యనారాయణ, విజయ డైరీ చైర్మన్ రవీందర్ రెడ్డి దూడల సంరక్షణ, నట్టల నివారణ మందుల వినియోగం, క్రమం తప్పకుండా టీకాలు వేయించడంపై రైతులకు అవగాహన కల్పించారు. మేలుజాతి గడ్డి రకాలను పెంచడం ద్వారా దాణా ఖర్చును తగ్గించుకుని, ఆర్థికంగా ఎలా అభివృద్ధి చెందాలో వివరించారు. ఇంట్లోనే సమీకృత దాణాను తయారు చేసుకునే పద్ధతులు, కృత్రిమ గర్భాధారణ ద్వారా అధిక దిగుబడినిచ్చే ఆడదూడలను పొందే మార్గాలు, నాణ్యమైన పాలను ఉత్పత్తి చేసేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు చేశారు. రైతులకు ఎల్లప్పుడూ మెరుగైన పశు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా




చర్యలు తీసుకుంటామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాడి రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పాల సేకరణ ధరను పెంచాలని, నిరంతర పశు వైద్య సేవలు అందించాలని, సబ్సిడీపై దాణాను సరఫరా చేయాలని, పాడి పశువులకు భీమా సౌకర్యం కల్పించాలని జిల్లా అధికారులను కోరారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి (కోడుగల్) డాక్టర్ శ్రావణి, డాక్టర్ శివరాజ్, డాక్టర్ ఆశరాణి, డాక్టర్ నివేదిత, సర్పంచులు శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం తదితరులతో పాటు విజయ డైరీ గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు పాడి రైతులు పాల్గొన్నారు.

# మల్లమ్మకుంట రిజర్వాయర్‌కు గ్రీన్ సిగ్నల్

- **అలంపూర్ రైతుల కల నెరవేరనుంది**
- **మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కృషికి ఫలితం**




**రాజోలి, జులై 7 (జనంసాక్షి):** అలంపూర్ నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తుమ్మిళ్ల లిఫ్ట్ పథకం కింద మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమైంది. అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు ముఖ్యమంత్రి స్వయంగా ఫోన్ చేసి, మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించిన ఫైలు సిద్ధమైందని, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు తగిన పరిహారం అందించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన సంపత్ కుమార్, అలంపూర్ ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతున్నందుకు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం తుమ్మిళ్ల లిఫ్ట్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డా.సంపత్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని భూసేకరణలో న్యాయమైన పరిహారం అందిస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వాయర్ల నిర్మాణంపై ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏనముల నాగరాజు, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎల్ రెడ్డి, రాజోలి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# సీసీరోడ్డుపై మురుగు ప్రవాహం..!

- మట్టిరోడ్డుగా మారిన సిమెంట్ రహదారి
- అధికారులు, సర్పంచ్ నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం





**మహమ్మదాబాద్,జూలై 07 (జనంసాక్షి):** ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన సీసీ రోడ్లు నిర్వహణ లోపంతో మట్టిరోడ్లను తలపిస్తున్నాయి.మహమ్మదాబాద్ మండలంలోని గువ్వనికుంట తండా గ్రామపంచాయతీలో సీసీ రోడ్లపై మురుగు నీరు నిల్వ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్లపై మట్టి పేరుకుపోవడంతో సిమెంట్ రహదారులు తమ అసలు రూపాన్ని కోల్పోయాయి.గ్రామంలోని కొన్ని ఇళ్ల నుంచి బట్టలు ఉతికిన నీటిని నేరుగా రోడ్డుపైకి వదులుతుండడంతో మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది.వర్షాకాలం కావడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారింది.నిల్వ నీటిలో ఈగలు,దోమలు విపరీతంగా పెరిగి డెంగీ,మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి రోజు పరిశుభ్రంగా ఉండాల్సిన సీసీ రోడ్లు చెత్త,మట్టి,మురుగు నీటితో నిండిపోవడంపై గ్రామస్తులు సర్పంచ్ నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తున్నారు.వెంటనే రోడ్లపై పేరుకుపోయిన మట్టి,మురుగు నీటిని తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని,మురుగు నీరు రోడ్లపైకి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

**నిధులు లేవు.. డ్రైనేజీలు లేవు...**

చౌదర్పల్లి గ్రామ సమస్యల సీసీ రోడ్లు డ్రైనేజీలు లేక సీసీ రోడ్లపై మురుగునీరు మట్టి పేరకపోవడంతో.గ్రామ ప్రజలకు సమస్యలుగా మారింది.గ్రామ సమస్యలపై చౌదర్పల్లి గ్రామ సర్పంచ్,అనూష సతీష్ రెడ్డి ని,పాత్రికేయుడు ఫోన్ ద్వారా వివరణ కోరగా,ఈప్రభుత్వ హయాంలో నిధులు లేక నూతనంగా డ్రైనేజీలు వేయలేకపోతున్నాం. నిధులు మీరు ఇప్పిస్తారా అంటూ.. సమాధానం ఇచ్చాడు గ్రామ సర్పంచ్ అయ్యుండి ఓ పాత్రికేయుని నిధులు మీరు ఇప్పిస్తారా అని అడగడం కొత్త సమాధానంగా మారింది.

## పాఠశాలల విద్యా, పరిపాలనా అంశాలపై దిశానిర్దేశం



**మల్దకల్,జూలై 7(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాల మెరుగుదల, పరిపాలనా వ్యవహారాల సక్రమ నిర్వహణ లక్ష్యంగా మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం మంగళవారం స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి జి.సురేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో యూ డైస్ ప్లస్, ఫేసియల్ రికగ్నిషన్ సిస్టం నిర్వహణ,పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అవసరాల అంచనా,తరగతి వారీ మాధ్యమాల వారీ విద్యార్థుల నమోదు వివరాలు, మధ్యాహ్న భోజన పథకం బిల్లుల సమర్పణ,గ్యాస్ సిలిండర్ల లభ్యత, కిచెన్ గార్డెన్ల నిర్వహణ, ఉపాధ్యాయుల లీవ్ అకౌంట్ల నిర్వహణ, తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపు, విద్యా ప్రమాణాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారి జి. సురేష్ సూచించారు.

ఈ సమావేశంలో అమరవాయి కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ వి.నరేష్,డిసిఇబి కార్యదర్శి జి.మహేష్, జీహెచ్ఎంఓ బులేష్, ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్,వెంకటయ్య, రవికిరణ్, వెంకటేష్, కృష్ణ, గోవిందు, రాఘవేంద్ర గుప్తా, అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కంప్యూటర్ ఆపరేటర్ విజయ్,సిఆర్ పిలు పద్మ,పరుమన్న తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కన్నుమూసిన భారత జవాన్



**ఉర్కొండ, జూలై 07, (జనంసాక్షి):** ఉర్కొండ మండలం మాదారం గ్రామానికి చెందిన భారత జవాన్ మాద్గుల తిరుపతి అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతిచెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సెలవుపై స్వగ్రామానికి వచ్చారు. చికిత్స నిమిత్తం ఆర్మీ ఆసుపత్రిలో చేరారు. అయితే ఆరోగ్యం మెరుగుపడక తుదిశ్వాస విడిచారు. ఎన్నో ఏళ్లుగా భారత సైన్యంలో దేశ సేవలో నిమగ్నమైన తిరుపతి మృతి వార్త విని గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మాదారం గ్రామం మొత్తం విషాదంలో మునిగిపోయింది. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు భావోద్వేగంతో కన్నీటి నివాళులర్పించారు. మా గ్రామ బిడ్డ దేశం కోసం ప్రాణాలు అర్పించాడు అంటూ సంతాపం వ్యక్తం చేశారు.

## చుంచనకోటలో డీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత



**చేర్యాల, జూలై 07 (జనంసాక్షి) :** ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా చుంచనకోట గ్రామం లో సర్పంచ్ శ్రీనివాస్ అధ్యక్షతన డీసీసీ బ్యాంకు చేర్యాల వారి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భాగంగా పొదుపు యొక్క ప్రాముఖ్యత, రుద్రమదేవి డిపాజిట్ పథకం , బ్యాంకు ఖాతా సౌకర్యాలు, ప్రధానమంత్రి ఇన్సూరెన్స్ స్కీమ్స్, బ్యాంకు ద్వార లభించే వివిధ రుణాల సద్వినియోగం,తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించడం వలన లాభాలు, క్రెడిట్ క్రమ శిక్షణ,డిజిటల్ బ్యాంకింగ్ సేవలు,సైబర్ భద్రత గురించి తెలియపర్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంబాబు,బ్యాంకు మేనేజర్ సంపత్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ ఎల్లయ్య, పిఏసిఎస్ సెక్రటరీ రాములు, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## మామ మృతి కేసులో అల్లుడి రిమాండ్‌కు తరలింపు

**కేటీదొడ్డి, జూలై 07(జనంసాక్షి):** కుటుంబ కలహాల నేపథ్యంలో మామపై దాడి చేసి, ఆయన మృతికి కారణమైన అల్లుడిని కేటీదొడ్డి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం...మల్లాపురం తండాకు చెందిన మూడావత్ రాజునాయక్ (45), అతని అల్లుడి వరుసైన పాండు నాయక్ మధ్య ఈ నెల 2వ తేదీ మధ్యాహ్నం తీవ్ర ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో పాండు నాయక్ ఆగ్రహంతో రాజునాయక్ తల, పొత్తికడుపుపై బలంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన రాజునాయక్, తెల్లవారుజామున ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూశారు.

మృతుడి భార్య నీలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తును వేగవంతం చేశారు. నిందితుడు పాండు నాయక్‌ను శనివారం (లేదా ఈరోజు) పోలీసులు అదుపులోకి తీసుకుని, విచారించారు. అనంతరం నిందితుడిని స్థానిక న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయమూర్తి అతనికి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు. దీంతో నిందితుడిని జైలుకు తరలించారు.

# పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటా : ఎస్పీ

- మృతి చెందిన హోంగార్డ్ కుటుంబానికి 50 వేల ఆర్థిక సహాయం



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూలై 7(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బాలకృష్ణ కుటుంబానికి జిల్లా పోలీస్ శాఖ మానవతా దృక్పథంతో అండగా నిలిచి హోంగార్డు లు సేకరించిన విరాళం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ చేతుల మీదుగా మృతుడి భార్య భవానికి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నారాయణపేట జిల్లాలో హోంగార్డుగా విధులు నిర్వహించిన బాలకృష్ణ కొత్తపల్లి మండలం గోకుల్ నగర్‌కు చెందినవారు. ఆయన ఆకస్మిక మరణంతో భార్య భవాని, ముగ్గురు చిన్నారులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న హోంగార్డ్ అధికారులు, సిబ్బంది, బ్యాచ్ మిత్రులు తమ తోటి సహచరుడి కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించి స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ పోలీస్ కుటుంబంలో ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు అందరూ ఒక్కటిగా నిలబడటం పోలీస్ శాఖ గొప్ప సంప్రదాయమని అన్నారు. బాలకృష్ణ సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే, తమ సహచరుడి కుటుంబానికి చేయూత అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన హోంగార్డ్ అధికారులు, సిబ్బంది, బ్యాచ్ మిత్రులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవాభావం, మానవత్వం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఈ ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీతో పాటు హోంగార్డ్ అధికారులు, సహచర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ సిబ్బంది, మృతుడి కుటుంబ సభ్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు సమాజానికి వెన్నెముక

- ఎన్.ఆర్.ఐ ఇప్ప నిష్కాంత్ రెడ్డి
- లద్నూర్ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ బహుకరణ



**చేర్యాల/మద్దూరు, జూలై 07 (జనంసాక్షి)** : ప్రభుత్వ పాఠశాలలు సమాజానికి వెన్నెముక లాంటివని ప్రముఖ ఎన్నారై ఇప్ప నిష్కాంత్ రెడ్డి అన్నారు. ఆర్ ఓ వాటర్ ప్యూరిఫైర్‌ను జడ్పీహెచ్ఎస్ లద్నూర్ పాఠశాలకు అందజేసి మంగళవారం ఉపాధ్యాయుల సమక్షంలో ప్రారంభించి విద్యార్థులకు వినియోగంలోకి తీసుకొచ్చారు. ఈసందర్భంగా స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడే విలువైన విరాళాన్ని పాఠశాలకు అందించినందుకు ఇప్ప నిష్కాంత్ రెడ్డిని అభి నందించారు. సామాజిక బాధ్యత క్రింద ఎన్ ఆర్ఐలు పూర్వ విద్యార్థు లు దాతలు రాజకీయ నాయకులు ప్రభుత్వ పాఠశాలలకు సహకరించి అభివృద్ధికి సహకరించడం గొప్ప విషయమని అన్నారు. లద్నూరు సర్పంచ్ కాసుల రేణుక మాట్లాడుతూ.. విద్యార్థుల విజయానికి ఆరో గ్యానికి అవసరమని స్వచ్ఛమైన త్రాగునీరు విద్యార్థులకు అందించినందుకు నిష్కాంత్ రెడ్డిని అభినందించారు. సమాజంలోని పెద్దలు ఎన్నో రకాలుగా సహకరిస్తానందున విద్యార్థులు కష్టపడి చదవండి లభిస్తున్న అవకాశాలను వినియోగించుకొని మీ కలలు నిజం చేసు కోండి అని అన్నారు. దాత ఎన్నారై ఇప్ప నిష్కాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు సమాజానికి వెన్నెముక లాంటివి మంచి విద్యతో పాటు విలువల్ని అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని మనం ఎంత ఎదిగిన మన వాళ్ళని మర్చిపోరాదని సమాజం మనకు ఎంతో ఇచ్చింది ప్రతిగా సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలనేదే నా ఈ చిన్న ప్రయత్నం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ఎంఈఓ వరదరాజు, హెచ్ ఎం పి. కృష్ణవేణి,లద్నూర్ సర్పంచ్ రేణుక, మర్మాముల సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ బాలరాజు, పిఏసిఎస్ రిటైర్డ్ సీఈవో ఆలేటి విష్ణు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పథకం మందకృష్ణ మాదిగ ఆలోచన :

# ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు

**- ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**వీపనగండ్ల, జులై 8 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలో ఎంఆర్పిఎస్ 32వ ఆవిర్భావ వేడుకలు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు గ్రామ కమిటీ ములకలపల్లి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ కారణజన్ముడని యుగానికి ఒక్కడిగా జన్మించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు ఆరోగ్యశ్రీ పథకం మందకృష్ణ మాదిగ ఆలోచన అని అన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జెండా ఆవిష్కరించారు. 32 సంవత్సరాలుగా జాతి మనుగడ కోసం రిజర్వేషన్ల సాధన కోసం ఏర్పడిన ఎమ్మార్పీఎస్ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొలకలపల్లి పరిశ్రమ మాదిగ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బండారి విష్ణు మండల ప్రధాన కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మీసాల శీను, మీసాల నాగన్న నాని,దేవుని గణేష్,రాధాకృష్ణ ప్రవీణ్, మీసాల శివ, గడ్డమీద రవి రవితేజ, గడ్డల వినోద్, కర్ణాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశా డే సమావేశం

# నిర్వహించిన మండల వైద్యాధికారి డాక్టర్. రాజశేఖర్



**వీపనగండ్ల, జులై 8(జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ )లో వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం ఆశా డే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఈ నెల 13 వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డెవర్మింజ్ డే -ఎన్‌డిడి) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని సూచించారు.ఆశా డే ప్రాముఖ్యతను వివరిస్తూ మాతా-శిశు సంరక్షణ, టీకాల కార్యక్రమం, కుటుంబ నియంత్రణ, క్షయ (టీబీ) నియంత్రణ, దీర్ఘకాలిక వ్యాధులు (ఎన్సిడిఎస్), అంటువ్యాధుల పర్యవేక్షణ తదితర ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. గర్భిణీల నమోదు,ఆసుపత్రి ప్రసవాలు,గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ సమావేశంలో ఆయుష్ వైద్యులు డాక్టర్ శ్వేత,డాక్టర్ కరుణ, డాక్టర్ భాగ్యశ్రీ, డాక్టర్ కవిత,డాక్టర్ మౌనిక,పీహెచ్ఎన్ సునాథ, హెల్త్ సూపర్‌వైజర్ కలమ్మ,డీఈఓ రాఘవేందర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కృష్ణ, జూలై 7 (జనంసాక్షి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఏం ఆర్ పి ఎస్ ను స్థాపించి నేటికీ 32 ఏళ్లు అయిన సందర్భంగా మంగళవారం క్రిష్ణ మండలం కేంద్రంలో మండల ఇంచార్జి గుర్జల్ హన్మంతు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి బోడి తేజ మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకాశం జిల్లా, ఈదు ముడి గ్రామంలో జూలై 7న ఎమ్మార్పీఎస్ ప్రారంబించింది.నేటికీ 32 ఏళ్లు అవుతుంది, ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా సాగిన ఉద్యమంలో అణగారిన ప్రజలందరికీ న్యాయం జరగాలని నాటినుండి నేటివరకు అలుపెరుగని పోరాటం చేస్తున్నారు అందులో భాగంగానే చిన్నపిల్లా గుండె ఆపరేషన్, వృద్ధుల, వితంతువుల, వికలాంగుల పెన్షన్ పెరిగేలా చేసింది రేషన్ కార్డు లో ఉన్నా ప్రతి ఒక్కరి చొపున్న 6 కిలోల బియ్యం వచ్చేలా ఇలా అనేక విజయలు సాధించారు పెట్టారు. అలాంటి గొప్ప నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారికి మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బండారి వెంకటేష్ మాదిగ, బి దేవేంద్రప్ప మాదిగ,మండల ఇంచార్జి ముడుమల్ హన్మంతు మాదిగ, బి ఎల్లప్ప మాదిగ, కున్సి గ్రామ అధ్యక్షులు డి రమేష్ మాదిగ, మహేందర్ మాదిగ, మహదేవ్, తిమ్మప్ప, మైబబ్, సలీం, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక టిప్పర్ల బోల్తా పడి డ్రైవర్ మృతి



**మఖ్తల్, జూలై 07 (జనంసాక్షి):** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదన్‌పల్లి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ నరేష్(25) అక్కడికక్కడే మృతి చెందాడు. నర్వ నుంచి జక్లేర్ వైపు ఇసుక లోడుతో వెళ్తున్న టిప్పర్ ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నారాయణపేట మండలం శేర్నపల్లికి చెందిన డ్రైవర్ నరేష్ వాహనం కింద పడి ప్రాణాలు కోల్పోయాడు. ఆ కుటుంబానికి ఒక్కడే కొడుకు కావడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న మక్తల్ మృతదేహాన్ని పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

**- మాధారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి**



**ఊర్కొండ, జూలై 07, (జనంసాక్షి);** దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలంలోని నర్సంపల్లి గ్రామంలో మంగళవారం నుండి గురువారం వరకు నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్ట మహోత్సవంలో మాధారం మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ మాజీ వర్కింగ్ అధ్యక్షులు ద్యాప నిఖిల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆంజనేయ స్వామి ప్రతిమను బహుకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులిమామిడి శైలజ శ్రీశైలం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయూబ్ పాషా , కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల మనోహర్ రెడ్డి, గుంజ ఆదినారాయణ, అబ్దుల్ సమీ,గణేష్, శ్రీను, మధు రెడ్డి తదితరులు ఉన్నారు.

# కున్సీలో అభివృద్ధి పరుగులు



**కృష్ణ, జూలై 7, (జనంసాక్షి):** మండలం కున్సీ గ్రామంలో అభివృద్ధి పనులను సర్పంచ్ మ్యాకల్ సురేష్ పరుగులు పెట్టిస్తున్నారు. గ్రామంలో 20 ఏళ్లగా నోచ్చుకోని వాడలో, సహితం సిసి రోడ్డు వేయిస్తున్నారు. ప్రతి వాడను సుందరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో అభివృద్ధిలో భాగంగా ఐదవ వార్డులో మరో వీధికి సిసి రోడ్డు పనులను పనులు నిర్మాణం చేపట్టారు సర్పంచ్ చేస్తున్నటువంటి గ్రామ అభివృద్ధి పనులను చూసి ప్రజలు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. మ్యాకల్ సురేష్ మాట్లాడుతూ మాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఎప్పుడు వమ్ము చేయబోమని రాబోయే ఐదేళ్లలో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథకంలో నడిపిస్తానని అన్నారు.సిసి రోడ్డు నిర్మాణంతోపాటు డ్రైనేజీ వ్యవస్థ నీది సదుపాయం వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో తాను ముందు ఉంటానని సర్పంచ్ అన్నారు.

## చిన్న ఘనపూర్ గ్రామంలో తంజావూర్ పెయింటింగ్ 20 రోజుల శిక్షణ కార్యక్రమం




**కొల్హారం, జూలై 07 (జనంసాక్షి):**
కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్ గ్రామంలో తంజావూర్ పెయింటింగ్ 20 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్, నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ, గోపీనాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మహిళలకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# బలహీన వర్గాల కొరకే పుట్టింది ఎమ్మార్పీఎస్...

**- ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు**

**- ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు కరిగళ్ళ దశరథం**

**బిజినేపల్లి, జూలై 7 (జనంసాక్షి):** గత 32 సంవత్సరాల నుండిబడుగు బలహీన వర్గాల కొరకు ఎన్నో పోరాటాలు చేసి తమ హక్కులను సాధించుకోవడానికి పుట్టింది ఎమ్మార్పీఎస్ అని ఎంఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు కరిగల దశరథం అన్నారు. 33వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవాన్నిజెండా ఆవిష్కరించి,అదేవిధంగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దశరథం మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధన కొరకు అహర్నిశలు కృషిచేసిన మహోన్నత వ్యక్తి మందకృష్ణ మాదిగ నే అని అన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా ఎన్నో పోరాటాలు చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించుకున్న ఘనత మాదిగలకే దక్కిందన్నారు.అదేవిధంగామందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు ఉచిత గుండె ఆపరేషన్లు గాని,వికలాంగులకు పెన్షన్లు సౌకర్యం గాని,ఉచిత బస్సు ప్రయాణంగానిఎమ్మార్పీఎస్ పోరాట ఫలితంగానే దక్కిందన్నారు. అదేవిధంగా భారతదేశంలో ఎక్కడ అన్నగారిన వర్గాలపైన దాడులు జరిగినా అన్యాయాలు జరిగినా




ముందు వరసలో నిలబడి ఉద్యమాలకు శ్రీకారం చుట్టే ఘనత మందకృష్ణ మాదిగ దక్కిందన్నారు.ఈ క్రమంలోనే జాతి కోసం ఆయన చేసే పోరాటంలో మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ జెండా ఆవిష్కరణలోకరిగల్ల సుదర్శన్, కృష్ణ,రాములు, మహమ్మద్ ఖాన్,సత్యం,లేట్ల అశోక్,పాత్యావత్ లక్ష్మణ్,శివ,మంగీ రాజేష్,రామస్వామి, ఉత్తరయ్య,లక్ష్మణ్, మంగిఅంజి, కరి గల్ల రాజు,కోట రాజు తదితరులు పాల్గొన్నారు.

# కన్న ప్రేమ... కానరాని లోకాలకు

**- పెబ్బేరులో వైద్యుల నిర్లక్ష్యంతో.. బాలింత మృతి**

**- అమ్మ ప్రేమకు దూరమై అనాధలుగా...!**






**పెబ్బేరు, జూలై 7 (జనంసాక్షి):** వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలింత మృతి చెందిందని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆందోళన చేసిన ఘటన మంగళవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలో జరిగింది. కుటుంబ సభ్యులు వివరాల మేరకు పెబ్బేరు మండలం ఏటిగడ్డ శాఖాపూర్ గ్రామానికి చెందిన ఇమామ్ పాషా తో సాబెరా బేగం(35) 16 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. పెబ్బేరు పట్టణంలోని ప్రవేట్ జనని హాస్పిటల్లో ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చింది. వైద్యుల సూచనల మేరకు జాగ్రత్తగా కాన్పు అయ్యే దాకా డాక్టర్ల సలహాలు పాటించారు. హైరిస్క్ పేషంట్ అన్ని జాగ్రత్తలు పాటించాలని రెగ్యూలర్ గా చెకప్ చేయించారు. గత నెల జూన్ 28న సాబెరా బేగంకు బ్లీడింగ్ కావడంతో హాస్పిటల్లో చేర్పించారు. డా. ప్రియాంక రెడ్డి సాపేరా బేగం కు సిజేరియన్ చేశారు. కవలలు (పాప, బాబు) జన్మించారు. దీంతో అందరూ సంతోషంగా గడిపారు. అంతలోనే శ్వాస సమస్య ఉండటంతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సుశృత హాస్పిటల్ లో ఐసీయూలో చేర్పించారు. ప్రస్తుతం పిల్లల ఆరోగ్యం నిలకడగానే ఉన్నపటికీ విషాదం వెంటాడింది. పెబ్బేరులో చికిత్స తీసుకుంటున్న సాబెరా బేగంకు పొటాషియం తక్కువ కావడంతో ఇక్కడి డాక్టర్లు మహబూఐబ్నగర్కు రెఫర్ చేశారు. అక్కడి డాక్టర్లు హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అడ్మిట్ కావాలంటే 24 గటంలు పడుతుందని. ఆలస్యం చేయకుండా పెబ్బేరు డాక్టర్ జై చంద్రారెడ్డి సూచన మేరకు జిల్లా కేంద్రంలోని నవోదయ హాస్పిటల్ లో చేర్పించారు. చికిత్స నిమిత్తం స్కానింగ్ చేయగా గర్భసంచి వద్ద వేసిన కుట్లు తొలగించకుండా కడుపునకు కుట్లు చేశారని చెప్పారు. గర్భసంచి లోపల మాయను తొలగించకుండా కుట్లు వేయడంతో ఈ సమస్య ఏర్పడిందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అక్కడి డాక్టర్లు లోపల మాయను తొలగించారు. క్లీన్ కుట్లు వేయడంతో రెండ్రోజులు చికిత్స పొందుతూ సోమవారం రాత్రి సాబెరా బేగం చనిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అంతా కలిసి పెబ్బేరులో హాస్పిటల్ వద్దకు బాలింత మృతదేహాన్ని తీసుకువచ్చి ఆందోళన చేశారు.

**పెద్దమనుషుల అంగీకారంతో...**

పెద్ద మనుషులు పంచాయతీ పెట్టి హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి నష్టపరిహారం ఇప్పించారని సమాచారం.దీంతో ఆందళన సద్దుమణిగింది. ఈ విషయమై హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లు ప్రియాంక, జయచంద్రా రెడ్డిలను వివరణ కోరగా.. ఆమెకు ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చింది. సిజేరియన్ సమయంలో ఆమెకు ట్విన్స్ జన్మించారు. హైరిస్క్ కేసుగా పరిగణించి మా వంతు ట్రీట్మెంట్ అందజేశాం. గర్భం దాల్చి కోవల పిల్లలకు జన్మనిచ్చింది. ఆమెకు బ్లీడింగ్ సమస్య ఏర్పడి ప్రసవం అయ్యాక పొటాషియం తగ్గింది. ఆ ట్రీట్మెంట్ ఇక్కడ అందుబాటులో లేనందువల్ల మహబూబ్నగర్కు రెఫర్ చేశాం. అక్కడ వాళ్లు నిమ్స్కు రెఫర్ చేస్తే మానవతా దృక్పథంతో ఆలోచన చేసి అడ్మిట్కు ఇబ్బందులు తలెత్తుతాయని నవోదయకు మేమే రెఫర్ చేశాం.. అక్కడ రెండు రోజులు ట్రీట్మెంట్ తీసుకున్నారు. మంచిగానే ఉన్నారు. మూడో రోజు చనిపోయింది. మంచిగానే ఉన్నారు. ఇందులో తమ తప్పేమీ లేదని డాక్టర్లు తెలిపారు.

## జాతీయ రహదారిపై భద్రతకు అత్యంత ప్రాధాన్యం.. నిఘా మరింత పటిష్ఠం చేయాలి

**- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**





**మెదక్ బ్యూరో న్యూస్, జూలై 7 (జనంసాక్షి):** జాతీయ రహదారి-44పై భద్రతా పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించి, అనుమానాస్పద వాహనాలు, వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తూప్రాన్ టోల్‌గేట్ లోని కంట్రోల్ రూమ్‌ను ఆయన తనిఖీ చేసి, సీసీ కెమెరాల పనితీరు, పర్యవేక్షణ వ్యవస్థను పరిశీలించారు. రహదారిపై వాహనాల రాకపోకలను నిరంతరం గమనిస్తూ అనుమానాస్పద కదలికలను వెంటనే గుర్తించి సంబంధిత పోలీసు స్టేషన్లకు సమాచారం చేరవేయాలని సూచించారు. సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసేలా వాటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లో అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది స్పందించే విధానం, సమాచార సేకరణ, స్థానిక పోలీసు స్టేషన్లతో సమన్వయం తదితర అంశాలపై అదనపు ఎస్పీ ఆరా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు రహదారి భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. ఈ తనిఖీలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఎస్ఐ గంగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న తాండా బీటీ రోడ్డు పనులను పరిశీలించిన భాషా నాయక్



**నార్సింగి, జూలై 7 (జనంసాక్షి):** నార్సింగి-నర్సంపల్లి ప్రధాన రహదారి నుంచి చిన్న తాండా వరకు నిర్మాణంలో ఉన్న బీటీ రోడ్డు పనులను బీఆర్ఎస్ పార్టీ పెద్ద తాండా అధ్యక్షుడు భాషా నాయక్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న తాండా ప్రజలు చాలా కాలంగా సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సమస్యపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి రహదారి నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయడంతో పాటు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు.

ఇటీవల టెండర్ ప్రక్రియ పూర్తయిన అనంతరం బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు భాషా నాయక్ తెలిపారు. రహదారి నిర్మాణం పూర్తయితే చిన్న తాండా ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి, సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లడంలో సహకరించిన మాజీ జడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలారం బాబు, పార్టీ నాయకులకు తండా ప్రజల తరఫున భాషా నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఫోక్సో కేసులో పదేళ్లు జైలు శిక్ష

**వడ్డేపల్లి, జులై 7(జనంసాక్షి):** వడ్డేపల్లి మండలంలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తికి ఫోక్సో కేసులో పదేళ్లు జైలు శిక్ష విధించినట్లు శాంతినగర్ ఎస్ ఐ నాగశేఖర్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెలితే మండలం లోని ఒక గ్రామానికి చెందిన నడిపి తిమ్మప్ప 2021లో ఒక మైనర్ బాలికపై అత్యాచారానికి పాలడినట్లు బాలిక తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి ఎస్సై శ్రీహరి కేసు నమోదు చేసాడు. అప్పటి సిఐ వేంకటేశ్వర్లు విచారణ చేపట్టారు. జిల్లా పోలీస్ అధికారులు సాక్షులను బ్రీఫైంగ్ చేసి నిజం చెప్పలా చేసారు. ఘటనకు సంబందించిన వాదనలు విన్న గౌరవ స్పెషల్ షెషన్స్ జడ్జ్ కం ఫోక్సో కోర్టు గద్వాల్ జడ్జ్ వి.శ్రీనివాస్ మంగళవారం నడిపి తిమ్మప్పకు పదేళ్లు జైలు శిక్ష, పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారు.

## ఎస్ఐఆర్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**- తహసిల్దార్ శ్రీనివాస్ చారి**



**కొల్చారం, జూలై 07 (జనంసాక్షి):** కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఓటర్ జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి తెలిపారు. మంగళవారం కొల్చారం మండలంలోని వరిగుంతం చిన్నగనాపూర్ సంగాయిపేట్ గ్రామాలలో కొనసాగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ నీ తహసిల్దార్ శ్రీనివాస చారి పరిశీలించారు. ఎస్ ఐ ఆర్ లో పాల్గొనడం ద్వారా ఓటర్ వివరాలు సరిగా నమోదు అవుతాయి. రాబోయే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం నిర్ధారించబడుతుందన్నారు. ఎన్నికల సంఘం ఉద్దేశం అర్హులు ఎవరు మిగలకూడదు, అనర్హులు జాబితాలో ఉండకూడదు అనే సూత్రంతో ఓటర్ జాబితాను నవీకరించడం జరిగిందన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫామ్స్ పంపిణీ పూర్తి చేశామని తెలిపారు. ప్రతి ఓటరు తమ ఎన్యుమరేషన్ ఫామ్ పూర్తి చేసి బి ఎల్ ఓ లకు అప్పగించాలని తహసిల్దార్ శ్రీనివాస చారి తెలిపారు.

## చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య

**చిన్న శంకరంపేట, జూలై 7 (జనంసాక్షి):**
మండలంలోని శంకరంపేట గ్రామానికి చెందిన రాగిశెట్టి ఆంజనేయులు తమ్ముడు రాగిశెట్టి స్వామి అన్నదమ్ములు వీరిద్దరి ఆస్తి పంపకం విషయంలో గొడవపడి పంచాయతీ పెట్టుకున్నారు అట్టి గొడవల వలన మనస్తాపం చెందిన వారిద్దరి తల్లి రాగిశెట్టి ఎల్లమ్మ భర్త మల్లేశం వయస్సు 65 సంవత్సరాలు శంకరంపేట గ్రామ శివారులో కోటగడ్డ పైన వాటర్ ట్యాంక్ సమీపంలో తుమ్మ చెట్టుకు ఆమె చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నది.

మృతురాలు పెద్దకొడుకు రాగిశెట్టి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేయనైనది

## సర్పంచ్ పై దాడి చేసిన మేకల కాపరిపై కేసు నమోదు

**కృష్ణ, జూలై 7, (జనంసాక్షి):**
మండలం ఖాన్ దొడ్డి గ్రామంలో సర్పంచ్ పై దాడి చేసిన మేకల కాపరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీద్ తెలిపారు. ఈ నెల 5న కృష్ణ మండల ఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన కాసుల గణేష అనే వ్యక్తి సాయంత్రం తన మేకలను గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద మేయడానికి వదలగా గ్రామపంచాయతీ సిబ్బంది తాయప్ప, వాటిని బయటికి పంపించారు. దీనికి గణేష్ తాయప్పను పంచాయతీ ఆఫీసులోనే వదులుతా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో..! అని నానా బూతులు తిట్టినాడు.

అయితే ఈ విషయం గురించి మాట్లాడడానికి మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో గణేష్‌ను గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచు సంగొల్ల వెంకటయ్య పిలిచి మాట్లాడుతుండగా గణేష్ వెంకటయను నానా బూతులు తిట్టి దాడి చేసినాడు. వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్ఐ నవిద్ తెలిపారు.

## సింగారం గ్రామంలో

# రైతులకు వ్యవసాయ అవగాహన శిబిరం




**నారాయణపేట, జూలై 7(జనంసాక్షి):** నారాయణపేట మండలం సింగారం గ్రామంలో మంగళ వారం రైతు చట్టాలపై అవగాహన శిభిరం నిర్వహించారు. ఈ శిబిరానికి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె.లక్ష్మీపతి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని సూచించారు. భూసార పరీక్షలు చేయించుకోవడం, పంటల బీమా తీసుకోవడం, డ్రిప్ ఇరిగేషన్ వంటి పద్ధతుల ద్వారా ఉత్పత్తి ఖర్చులు తగ్గించి లాభాలు పెంచుకోవచ్చని తెలిపారు.రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి సేంద్రీయ మరియు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. ఇది మన ఆరోగ్యానికి, భూసారాన్ని కాపాడటానికి ఎంతోఉపయోగపడుతుందన్నారు. బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, పోక్సో చట్టం, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ గురించి కూడా అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచ్ నాగిరెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మప్ప, కానిస్టేబుల్, డి. జయప్రకాశ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అత్యవసర వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ

**- సేవల నాణ్యతను పరిశీలించిన అధికారులు**



**తెల్కపల్లి, జూలై 7, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జీవీకే ఈఎంఆర్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 అత్యవసర అంబులెన్స్ సేవలు, 102 అమ్మఒడి సేవలను మంగళవారం మండల కేంద్రంలో రాష్ట్ర అత్యవసర వాహనాల అధికారి వరప్రసాద్ రాజు, జిల్లా ప్రోగ్రామ్ అధికారి షేక్ జాన్ షాహిద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్, 102 అమ్మఒడి వాహనాల నిర్వహణ, సిబ్బంది విధి నిర్వహణ, ప్రజలకు అందుతున్న అత్యవసర వైద్య సేవలపై అధికారులు సమీక్ష నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా వెంటనే స్పందించి బాధితులకు సత్వర సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా 102 అమ్మఒడి సేవల ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. గర్భిణీ స్త్రీలకు అమ్మఒడి సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, ప్రతి గర్భిణీ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆశ కార్యకర్తలు ఈ సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 108, 102 సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరు ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో ప్రజలకు నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ బోయిని శ్రీను, ఈఎంటీ శ్రీకాంత్, పైలట్ రాముడు పాల్గొన్నారు.

## జగ్గారెడ్డి జన్మదిన వేడుకలు

# ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**- మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి**



**కొండాపూర్, జూలై 7 (జనంసాక్షి):** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జగ్గారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, మండల జనరల్ సెక్రటరీ గౌడిచెర్ల నర్సిములు, మాజీ సర్పంచులు వెంకటేశం గౌడ్, జయరాములు, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సునీల్, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.జగ్గారెడ్డి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వంలో వనపర్తికి కీలక స్థానం

**- శాసనసభ కమిటీల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డికి బాధ్యతలు**

**- మేఘన్నా నాయకత్వం పై విశ్వాసం ఉంచిన రాష్ట్ర ప్రభుత్వం**

**- మైనారిటీల సంక్షేమ, రూల్స్ కమిటీల్లో సభ్యత్వం**

**- రెండు కమిటీల్లో చోటుతో వనపర్తికి ప్రాధాన్యం**



**వనపర్తి బ్యూరో, జులై 7 (జనంసాక్షి):** తెలంగాణ శాసనసభ 2026-27 సంవత్సరానికి సంబంధించి ప్రకటించిన వివిధ శాసనసభ కమిటీల్లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి రెండు కీలక కమిటీల్లో సభ్యత్వం లభించింది. తెలంగాణ శాసనసభ విడుదల చేసిన అధికారిక బులెటిన్ ప్రకారం ఆయనను మైనారిటీల సంక్షేమ కమిటీతో పాటు రూల్స్ కమిటీ సభ్యుడిగా నియమించారు. ఒకేసారి రెండు ముఖ్యమైన కమిటీల్లో సభ్యత్వం దక్కడం వనపర్తి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపుగా రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. మైనారిటీల సంక్షేమ కమిటీ రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, విద్య, ఉపాధి, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలును సమీక్షించి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు చేస్తుంది. ఈ కమిటీలో సభ్యుడిగా మేఘారెడ్డి తన అనుభవంతో మైనారిటీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభించింది. అదేవిధంగా, శాసనసభ నిర్వహణ నియమాలు, విధివిధానాల రూపకల్పన, అవసరమైన సవరణలు, సభ నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే అంశాలను పరిశీలించే రూల్స్ కమిటీలో కూడా ఆయన సభ్యుడిగా కొనసాగనున్నారు. ఈ కమిటీ శాసనసభ కార్యకలాపాల నిర్వహణలో అత్యంత కీలకమైనదిగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కమిటీల్లో చురుకుగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధితో పాటు వనపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించి, తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉర్కొండ, జూలై 07, (జనంసాక్షి);** ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు ధార రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధార రాధాకృష్ణ మాట్లాడుతూ, మాదిగ సామాజిక వర్గానికి రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం చిరస్మరణీయం. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలి అని అన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి మద్దిలేటి, జిల్లా అధ్యక్షులు రాజు మాదిగ హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ లక్ష్యాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని, యువతను సంఘంలోకి ఆహ్వానించాలని పిలుపునిచ్చారు. గత 30 సంవత్సరాలుగా పోరాటం సాధించిన వర్గీకరణ పోలాలు మాదిగ మాదిగ ఉపకులాలు విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాలలో ఆర్థికంగా ఎదగాలని అందుకు మాదిగలు విద్య మధ్యలో ఆపకుండా చదువుకోవాలని కోరుకుంటున్నారని రాజ్యాంగం అమలు అవుతున్న 75 సంవత్సరాలు అవుతున్న గత సంవత్సరం నాటికీ మాదిగలు రిజర్వేషన్ల వల్ల చాలా నష్టపోయారని అందుకు 30 యేండ్లు పోరాటం చేయాల్సివచ్చిందని గుర్తు చేయడం జరిగింది.మహాజన నేత మంద కృష్ణ మాదిగ సమాజ శ్రేయస్సు కోరే నాయకుడు ఏ వర్గానికి అన్యాయం జరిగిన న్యాయం వైపు నిలబడే నీకార్సనైనా నాయకుడి 62వ జన్మదిన వేడుకలు యావత్తు జాతి జరుపుకుంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామా అధ్యక్షులు ప్రశాంత్ మాదిగ, నాగేష్ మాదిగ, భాస్కర్ మాదిగ ,అంజి మాదిగ రమేష్ మాదిగ, వంశీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్

# 32వ ఆవిర్భావ దినోత్సవం మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**- హాజరైన సంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ**

**- జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు**



**చౌట్కూర్, జూలై 07 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా చౌట్కూర్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వేరు వేరుగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసి మందకృష్ణ మాదిగ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ, ఆధునిక భారతదేశంలో అణగారిన వర్గాల గొంతుకగా మందకృష్ణ మాదిగ నిలిచారని అన్నారు. మూడు దశాబ్దాలుగా రాజీలేని ఉద్యమాన్ని కొనసాగిస్తూ ఎస్సీ వర్గీకరణ సాధనలో ఎమ్మార్పీఎస్ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. వర్గీకరణ కోసం నిర్వహించిన ఉద్యమం ద్వారా అణగారిన వర్గాలకు న్యాయం జరిగిందని, హక్కుల సాధనతో పాటు సమాజంలోని పలు సమస్యల పరిష్కారానికి ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాడిందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం విస్తరణ, వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, మహిళల రక్షణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు వంటి అనేక అంశాలపై ఉద్యమించి ఫలితాలు సాధించిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, విద్య, విజ్ఞానం, పోటీ పరీక్షలపై దృష్టి సారించి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సమాజంలోని పీడిత వర్గాల ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కాశపాగ ఇమ్మయ్య శివానోళ్ల గణపతి డప్పు మాణిక్యం శ్రీకాంత్ బాలరాజ్ అశోక్ చక్రపాణి ఎమ్మార్పీఎస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి





**అమరచింత, జూలై 7 (జనంసాక్షి):** మండలంలోని మంగళవారం ఈర్లదిన్నె గ్రామంలో చంద్రఘడ్-నాగిరెడ్డి పల్లి -బెక్కరపల్లి ఎత్తిపోతల పథకానికి 6 కోట్ల 60 లక్షల వ్యయంతో చేపట్టిన మరమ్మత్తుల పనులకు మంత్రి వాకిటి శ్రీహరి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు తెలంగాణ రాష్ట్ర కల్లు గీత పారిశ్రామిక సహకార సంస్థపై ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్ ఎన్.ఆర్.ఐ సెల్ కోర్ కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు , అమరచింత, నర్వ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి,చెన్నయ్య సాగర్ ప్రభుత్వ అధికారులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, వివిధ విభాగాల సేల్స్ నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు రవికాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్‌లో అందరూ భాగస్వామ్యం కావాలి

**- ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఎమ్యునిరేషన్ ఫారం జాగ్రత్తగా నింపాలి**

**- ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



**ఖిల్లా ఘనపురం,7, జూలై, (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏలు బాధ్యతగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరికీ ఎమ్యునిరేషన్ పత్రం అందించి వారికి పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందించాలని మంగళవారం స్థానిక మండల కేంద్రం లో నీ మున్నూరు కాపు కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన బిఎల్ఏ ద్వితీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు, అనంతరం సమా వేశం ఉద్దేశించి మాట్లాడుతూ..

కాంగ్రెస్ పార్టీ నాయకులు బూతు స్థాయిలో బాధ్యతగా వ్యవహ రిస్తున్నాం బిఎల్ఏలు పాత కొత్త అనే బేధం లేకుండా ఎమ్యునిరేషన్ పత్రాలు వచ్చిన ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి ఆ యొక్క ఎమ్యునిరేషన్ ఫామ్ జాగ్రత్తగా నింపాలని బిఎల్ఏలా వెంట ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు కానీ పార్టీ నాయకులు వార్డు సభ్యులు గానీ పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని అలాగే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామంలోనే ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసుకొని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో క్రీడల శాఖ రాష్ట్ర చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి, తిరుపతయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ నవనీత క్యామ, సింగల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు క్యామ రాజు, మూడావత్ రవి నాయక్,ఆగారం ప్రకాష్, గంజాయి రమేష్ ,సోలిపూర్ శేఖర్ రెడ్డి,క్యామ శ్రీ రాములు, మునగాల బాబు, లింగం, జయకర్, లింగ స్వామి, నారాయణ, నరేందర్, ముజా హీద్, దేవున్న, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంజె మల్లేశం**

**- దొమ్మాటలో సర్ ప్రక్రియ పరిశీలన**



**చేర్యాల, జూలై 07 (జనంసాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ చేర్యాల మండల అధ్యక్షుడు మంజె మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షుడు పుర్మ ఆగంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, అన్నారు. మంగళవారం పాత దొమ్మాట గ్రామంలో నిర్వహిస్తున్న సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్) ప్రక్రియను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు బూత్‌లలో బీఎల్ఓ, బీఎల్ఏతో కలిసి ఓటరు జాబితా సవరణ పను లను పరిశీలించడంతో పాటు గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను సందర్శించారు. అనంతరం ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి అవక తవకలు చోటు చేసుకోకుండా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండే లా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటర్ల వివరాల్లో తప్పులు, పేర్ల తొలగింపులు లేదా ఇతర సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించేలా కృషి చేయాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగ హక్కు అని, దానిని పరిరక్షించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ గంపల భవాని-కిషన్, మంచర్ల మోహన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గుజ్జుల రాంరెడ్డి, రేకులపల్లి పద్మ, బండ ఐలయ్య, వంకాయాల తిరుపతి, బూత్ లెవల్ అధికారి నర్సింహులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి



**శివ్వంపేట, జూలై 7 (జనంసాక్షి):** సమగ్ర ఓటర్ ప్రక్షాళన సర్‌ను వేగవంతం చేయాలని తహసీల్దార్ కమలాద్రి పిలుపునిచ్చారు. మంగళ వారం ఆయన శివంపేట మండ లం గోమారం గ్రామంలో పర్యటిం చి, సర్ కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటరు వివరాల సేకరణ ఫామ్ ల అందజేత, వివరాలను భర్తీ చేసిన పారాలను గ్రామస్తుల నుంచి స్వీకరించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన గడువులోగా సర్ ప్రక్రియను సమగ్రంగా చేపట్టాలని ఆయన బి ఎల్ వో లకు, గ్రామస్తులకు సూచించారు. ఓటర్ గణన ఫారం ను సరైన వివరాలతో భర్తీ చేయాలని అందుకు గ్రామాలలో నాయకులు ముందుకొచ్చి బిఎల్ఓలకు సహకరించాలన్నారు. అనంతరం సర్దా పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్దపట్లోరి మాధవరెడ్డి తాను నింపిన సర్ ఫారాన్ని తహసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, జిపిఓ నరేష్, బిఎల్వోలు షాలిని, సంతోష్, అరుణ, ఉప సర్పంచ్ శ్రీధర్, మాజీ ఉప సర్పంచ్ కాముని శ్రీనివాస్, వార్డు సభ్యులు శ్రీధర్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## SIR కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**- గోపాల్పేటలో కాంగ్రెస్ BLA అవగాహన సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**గోపాల్పేట్, జులై 7 (జనంసాక్షి):** సమగ్ర ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతి పదికన పూర్తి చేసి విజయవంతం చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. గోపాల్పేట మండల కేంద్రంలోని మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి అవగాహన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు.

గోపాల్పేట, ఏదుల, రేవల్లి మండలాల్లో SIR నమో దు ప్రక్రియ ఆశించిన స్థాయిలో సాగడం లేదని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి BLA ఇంటింటికీ వెళ్లి అర్హులైన ప్రతి ఓటరిని నమోదు చేయాలని సూచించారు. మిగిలిన 20 రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతిరోజూ ఉదయం 7 నుంచి 10 గంటల వరకు గ్రామాల్లో ప్రత్యేక ప్రచా రం నిర్వహించాలని, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఓటర్ల నమోదు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రభుత్వంపై అవగాహన పెంచాలని సూచించారు.

కొన్ని ప్రాంతాల్లో దొంగ ఓట్ల నమోదుకు ప్రయ త్నాలు జరుగుతున్నాయనే సమాచారం ఉందని, అలాంటి అక్రమాలను అప్రమత్తంగా గుర్తించి అడ్డు కోవాలని పార్టీ నాయకులు, BLAలకు దిశానిర్దేశం చేశారు. SIR కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రజాప్రతినిధి సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా, మండల నాయకులు, బూత్‌లు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలను నిర్బంధించి ప్రజాభిప్రాయ సేకరణ విడ్డూరం

**- మాజీ ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు హరికృష్ణ**



**శివ్వంపేట, జూలై 7 (జనంసాక్షి):** పరిశ్రమ విస్తారణ పేరుతో నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజాస్వామ్యాన్ని నిర్బంధించి కొంత కొంతమంది అధికార పార్టీ నాయకులతోనే అభిప్రాయ సేకరణ నిర్వహించడం హాస్యాస్పదంగా, విడ్డూరం గా ఉందని జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరి హరి కృష్ణ విమర్శించారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం చెట్ల గౌరారం గ్రామ శివారులో అప్పటికే అక్కడ ఎమ్మెస్ అగర్వాల్ అనే పరిశ్రమ ఉన్నది. అయితే ఆ పరిశ్రమను మరింతగా విస్తరించడానికి సంకల్పించుకున్న పరిశ్రమ యజమాన్యం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా, మంగళ వారం జిల్లా పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేక రణ నిర్వహించారు. అయితే ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమను మరింతగా విస్తరించడానికి ఏర్పాటుచేసిన ఈ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశానికి గ్రామస్తులు, రైతులతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఎంపీపీల పోరం మాజీ అధ్యక్షులు, శివ్వంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, తూప్రాన్ మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ గౌడ్, రంగాయిపల్లి మాజీ సర్పంచ్ భూషణం, మాజీ సర్పంచులు కుమార్, శ్రీనివాస్ లతో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. అయితే సమావేశం ప్రారంభం కాక ముందే గొడవలు చేస్తారని ఉద్దేశంతో పోలీసులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రతాప్ రెడ్డి ని ముందస్తుగా అరెస్ట్ చేసి చిన్నశంకరం పేట పోలీసు స్టేషన్ కు తరలించగా, హరికృష్ణ, సత్యనారాయణ గౌడ్ లను మరికొంత మంది నాయకులను, గ్రామస్థులను, రైతులను ముందస్తుగా అరెస్టు చేసి శివ్వంపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ పేరిట ఎవరి అభి ప్రాయం తీసుకోకుండానే ముందస్తుగా నిర్బంధించి, పోలీస్ స్టేషన్లకు తరలించడం అత్యంత దుర్మార్గమన్నారు. ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసి అభిప్రాయ సేకరణ అని పెట్టడం ఆత్మహత్య సంధ్య శంతో సమానమని ఆయన వక్కాణించారు. ఒక పరిశ్రమను ఏర్పాటు చేయాలన్న, విస్తరించాలన్న ఆ గ్రామ ప్రజలు, రైతుల అభిప్రాయం తీసుకోకుండా కార్యక్ర మం చేయడం దురదృష్టకరం, ప్రజాస్వామ్యంలో నియంత పోగడలు పనిచేయవని ఆయన పేర్కొన్నారు.

# మునిదేవునిపల్లిలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు.. రైతుల్లో ఆందోళన



**కొండాపూర్, జూలై 7 (జనంసాక్షి):** మండల పరిధిలోని ముని దేవునిపల్లి గ్రామంలో చెల్లా మధ్యలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా కిందికి వేలాడుతూ ఉండటంతో రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఈ దారిలో వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోక లు సాగించే రైతులు, అలాగే తీగల కింద ఉన్న పొలాల యజమానులు ప్రమాదం జరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున మండల విద్యుత్ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రమాదం సంభవించే ముందే అధికారులు స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఎమ్మార్పిఎస్ జెండా ఆవిష్కరణ



**శివ్వంపేట, జూలై 7 (జనంసాక్షి):** శివ్వంపేట మండలం దాంతన్‌పల్లి గ్రామంలో ఎమ్మార్పిఎస్ 32 జెండా ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దంతాన్ పల్లి మాజీ సర్పంచ్ కన్నారం దుర్గేష్, మాజీ ఉప సర్పంచ్ నాగేశ్వరరావు లు హాజరై మాట్లాడారు. అలాగే గ్రామ యువకులు, స్థానిక గ్రామస్థులు ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మార్పి ఎస్ అధ్యక్షులు కన్నారం కుమార్ కన్నారం స్వామి, పద్మశాలి సంఘం అధ్యక్షులు నర్సిములు, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు నాగభూషణం పాల్గొన్నారు.

# రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి సోమేశ్వర్ రావు**



**హత్నూర, జూలై 7 (జనంసాక్షి):** ఉద్యానశాఖ నుంచి కూరగాయల సాగు రైతులకు అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి సోమేశ్వర్ రావు అన్నారు. మండలంలోని బోర్పట్ల గ్రామంలో రైతులు సాగు చేస్తున్న కూరగాయల పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఉద్యాన శాఖ ద్వారా రైతు భారతమ్మ పొలంలో ఏర్పాటు చేసిన ఫార్మ్ ఫాండ్‌ను సందర్శించి పరిశీలించారు. ఉద్యాన శాఖ నిబంధనల మేరకు నిర్మించిన ఫార్మ్ ఫాండ్‌కు రూ.90వేలు రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా కూరగాయలు సాగు చేస్తున్న రైతులకు ఎకరానికి రూ. 9వేల 6వందలు రాయితీ లభిస్తుందన్నారు.మల్చింగ్ వేసుకునే రైతులకు రూ.8వేలు రాయితితో పాటు,డ్రిప్ వేసుకునే రైతులకు రాయితీ అందుబాటులో ఉందన్నారు.కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి సమత, రైతులు నగేష్, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**గుమ్మడిదల, జూలై 7 (జనంసాక్షి):** ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం గుమ్మడిదల బస్‌స్టాండ్ చౌరస్తాలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. గుమ్మడిదల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పోతురాజు నవీన్ ఆధ్వర్యంలో ఉదయం 11.30 గంటల నుంచి 11.45 గంటల వరకు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, సంఘ ఐక్యతను బలోపేతం చేస్తూ సామాజిక న్యాయం సాధన కోసం ఉద్యమ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల సాధనకు ఎమ్మార్పీఎస్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానుకుంట గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తుడుం శ్రీను, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పోతురాజు పోచయ్య, సీనియర్ నాయకులు గుండగళ్ల వెంకటేష్, భిక్షపతితో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సుమారు 18 మంది కార్యకర్తలు కార్యక్రమానికి హాజరై ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# సంగారెడ్డిలో భారీగా మత్తు పదార్థాల దహనం

**- 1,485.75 కిలోల ఎండు గంజాయి, 5 కిలోల ఆల్ర్పాజోలం దహనం**





**సంగారెడ్డి బ్యూరో, జూలై 7(జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద నమోదైన కేసుల్లో స్వాధీనం చేసుకున్న 1,485.75 కిలోల ఎండు గంజాయి, 5 కిలోల ఆల్ర్పాజోలంను కోర్టు అనుమతితో జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పాశమైలారం పారిశ్రామిక వాడలోని మెడికేర్ పరిశ్రమలో ప్రత్యేక దహన ప్రక్రియ ద్వారా నాశనం చేశారు. పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ ఈ ప్రక్రియ చేపట్టినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మత్తు పదార్థాల తయారీ, సాగు, రవాణా, విక్రయాల ద్వారా యువతను వ్యసనాల బారిన పడేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల సాగు, విక్రయం, సరఫరాలో పాల్గొనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, వర్టికల్ ఉప పోలీసు అధికారి సురేందర్ రెడ్డి, మెడికేర్ పరిశ్రమ ప్రతినిధి శివారెడ్డి, జిల్లా నేరాల నమోదు విభాగం ఇన్‌స్పెక్టర్ బి. రమేష్, ప్రత్యేక మాదక ద్రవ్యా ల నిరోధక విభాగం ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావు, భానూర్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కృష్ణతో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ దరఖాస్తులను తప్పులు లేకుండా సమర్పించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ బ్యూరో చీఫ్, జూలై 7 (జనంసాక్షి):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా అర్హులైన ఓటర్లు గణన దరఖాస్తులను పూర్తిగా, తప్పులు లేకుండా నింపి తమ పరిధిలోని బూత్ స్థాయి అధికారులకు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మెదక్, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 586 మంది బూత్ స్థాయి అధికారులకు శిక్షణ పూర్తయిందని తెలిపారు. జిల్లాలోని 4,53,140 మంది ఓటర్లకు సంబంధించిన దరఖాస్తుల పంపిణీ దాదాపు పూర్తయిందని, ఇప్పటికే 96.75 శాతం దరఖాస్తులు పంపిణీ కాగా, 10.08 శాతం దరఖాస్తుల వివరాలు డిజిటల్ విధానంలో నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇంకా దరఖాస్తులు సమర్పించని అర్హులైన ఓటర్లు వెంటనే తమ బూత్ స్థాయి అధికారిని సంప్రదించి పూర్తి వివరాలతో దరఖాస్తులను అందజేయాలని సూచించారు. సరైన సమాచారం అందించడం ద్వారా ఓటరు జాబితా మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందుతుందని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ప్రజలందరూ సహకరించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, ఎన్నికల విభాగ పర్యవేక్షకుడు గఫార్, ఎన్నికల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



**చిన్న శంకరంపేట, జులై 7(జనంసాక్షి):** చిన్న శంకరంపేట్ మండల కేంద్రంలో డప్పుచప్పులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ నిర్వహించి అక్కడి నుండి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సభ ఏర్పాటు చేసి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 61వ జన్మదిన వేడుకల్నిఘనంగా నిర్వహించి ఉద్యమకారులకు చిరు సన్మానం చేయడం జరిగింది. మెదక్ జిల్లా ఇన్చార్జి బొజ్జ సైదులు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ పోరాటం అన్ని వర్గాలకు న్యాయపోరాటం చేసింది. వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగులు పెన్షన్ దారుల కోసం పెన్షన్ పెంపు కోసం పోరాటం చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ అని గుర్తు చేయడం జరిగింది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల పేదలకు కూడా అన్యాయం ఎక్కడ జరుగుతే న్యాయం కోసం నిలబడి పోరాటం చేసిన ఘనత ఎమ్మార్పీఎస్. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇన్చార్జ్ విజయ్ కుమార్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు మురళి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దండోల్ల సామెల్ మాదిగ, విహెచ్పిఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వరూప, ముదిరాజ్ జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మెల్యే సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కాడిగల శంకర్ మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు వేణుమాధవ్, సత్యనారాయణ, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు

# కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని....

**- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం**

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు**



**నర్సాపూర్, జులై 7 (జనంసాక్షి):** మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ సాయి కుమార్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని రెండో పిఆర్సి అమలు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా (26,000) వేతనం ఇవ్వాలని కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మున్సిపల్ పరిధిలో పనిచేసే కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆయన కోరారు. కార్మికులకు కనీస సౌకర్యాలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు పుష్ప ,యూనియన్ అధ్యక్షులు రాములు నాయకులు శంకర్, అశోక్, అనిత, జ్యోతి, సంగీత, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోండి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ బ్యూరో చీఫ్, జులై 7 (జనం సాక్షి):** జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన వ్యవసాయ సన్నాహాలు, రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్ల సరఫరా, ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఎలాంటి కొరత లేకుండా సకాలంలో అందుబాటులో ఉండేలా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఖరీఫ్ సాగు పురోగతి, వర్షపాతం పరిస్థితులు, సాగునీటి లభ్యత, ఎరువుల నిల్వలు, పంటల్లో తెగుళ్లు, కీటకాల నివారణ చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు శాస్త్రీయ సాగు విధానాలు, సమతుల్య ఎరువుల వినియోగం, నేల పరీక్షల ప్రాధాన్యత, సూక్ష్మపోషకాల వినియోగం, నీటి యాజమాన్యంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

రైతులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖతో పాటు ఉద్యాన, పశుసంవర్ధక, నీటిపారుదల తదితర అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో సంయుక్త వ్యవసాయ సంచాలకులు, జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి పేరుతో ప్రభుత్వ భూమి నుంచి అక్రమ మట్టి రవాణా



**తూప్రాన్, జూలై 7(జనంసాక్షి):** మండలంలోని కోనాయపల్లి గ్రామానికి చెందిన ఓ । ప్రజాప్రతినిధి పేరుతో తన అనుచరుడు మైనింగ్ అనుమతిస్తూ గాయదేచ్చగా । ప్రకృతిని కాపాడాల్సిన ప్రజాప్రతినిధులేకాసులకు కక్కుర్తి పడుతూ అనుచరుల । పేరుతో అనుమతులు తీసుకొని పట్టాభూముల అనుమతి తీసుకుంటూ పేరుకు మాత్రమే నిలకడగా ఉంది పట్టా భూమికి ఆనుకొని ఉన్నప్రభుత్వ భూమినుంచి । కోనాయపల్లి (పిటి) గ్రామం నుంచి కొండాపూర్, టిజిఐఐసి పారిశ్రామిక । వాడలోకి పట్టపగలే టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. మైనింగ్ అనుమతి ఇచ్చినప్పుడు రెవెన్యూ అధికారులు ఏ భూమి నుంచి తవ్వకాలు జరుగుతున్నాయో పరిశీలించాల్సి పోయి మాకేమీ తెలియదు అన్నట్లుగా అనుమతి తెచ్చు కున్నారని హితవు పలుకుతున్నారు. పట్టా భూమి పేరుతో ప్రభుత్వ భూమిలో । నుంచి మటి తరలిసూ ఒక టిప్పర్ లారీకి 4000 రూపాయల చొప్పున డబ్బులు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు.

## చిలప్ చేడ్ మండలంలో లింక్ రోడ్లకు నిధుల మంజూరు....

**- ఆవుల రాజు రెడ్డి ప్రత్యేక చొరవతో మూడు ప్రధాన లింక్ రోడ్ల అభివృద్ధికి ఆమోదం....**



**చిలప్ చేడ్, 7జులై (జనంసాక్షి):** మండలంలోని పలు లింక్ రోడ్ల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజు రెడ్డి తెలిపారు. హమ్ ప్రాజెక్టులో నర్సాపూర్ నియోజకవర్గానికి రికార్డు స్థాయిలో రూ. 176.85 కోట్లతో 163.07 కిలో మీటర్ల రహదారులకు నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ప్రభుత్వం ఏర్పడిన అనంతరం చిలప్ చేడ్ మండలంలోని పలు లింక్ రోడ్ల మంజూరుకు తాను ప్రత్యేక చొరవ తీసుకోవడంతో ఈ నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు.

మంజూరైన రోడ్లలో శీలాంపల్లి గ్రామపంచాయతీ రోడ్డు నుంచి గౌతాపూర్, సోమక్కపేట మీదుగా రాందాస్‌గూడ వరకు 4.5 కిలోమీటర్ల రహదారి, నర్సాపూర్--జోగిపేట రోడ్డులోని ఫైజాబాద్ నుంచి బండపోతుగల్, అజ్జమర్రి, గంగారం మీదుగా 8 కిలోమీటర్ల రహదారి నర్సాపూర్ రోడ్డుకు కలిపే లింక్ రోడ్డు, అలాగే కొత్తపల్లి రోడ్డు నుంచి జగ్గంపేట వరకు లింక్ రోడ్డు ఉన్నాయి.

ఈ రోడ్ల నిర్మాణంతో మండల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు దూర ప్రయాణం తగ్గి, గ్రామాల మధ్య అనుసంధానం మరింత బలపడుతుందని ఆవుల రాజు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చిలప్ చేడ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తారా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ లింక్ రోడ్లకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ కి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి చిలప్ చేడ్ మండల ప్రజల తరపునఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**- జిల్లా ఉపాధ్యక్షులు అరికెల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో**



**కొల్చారం, జూలై 07 (జనంసాక్షి):** కొల్చారం మండలం కిస్తాపూర్ గ్రామంలో మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు అరికెల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షులు అర్కెల కరుణాకర్ ఎంఆర్పీఎస్ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ ద్వారా నిజమైన సామాజిక న్యాయం సాధించడమే ఎంఆర్పీఎస్ ఉద్యమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్య, ఉపాధి, రాజకీయ సామాజిక రంగాల్లో వెనుకబడిన వర్గాలకు సముచిత అవకాశాలు కల్పించేందుకు ఉద్యమం మూడు దశాబ్దాలకు పైగా నిరంతరం పోరాడుతోందని అన్నారు. ఉద్యమాన్ని ముందుకు నడిపించిన నాయకులు, కార్యకర్తలు, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తోష నవీన్, అర్కెల బాలయ్య, తోష బాబు, తోష కృష్ణ, తోష చిన్న, అర్కెల ప్రేమ్, చిట్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనంసాక్షి కథనానికి స్పందించిన అధికారులు....

**- చిన్న ఘనపూర్ సొసైటీకి యూరియా సరఫరా.....**




**కొల్చారం, జులై 07(జనంసాక్షి):** కొల్చారం మండలంలోని చిన్న ఘనాపూర్ ప్రాథమిక వ్యవసాయ సంఘానికి యూరియా సరఫరా పై "జనంసాక్షి "సహకార సంఘం తీరుతో రైతులకు తిప్పలు, సొసైటీకి యూరియా రాక రైతుల అవస్థలు.. వరుస కథనాలపై స్పందించిన జిల్లా అధికారులు సోమవారం ఒక్క లోడు యూరియా సరఫరా చేశారు. జిల్లా అధికారులు రైతులకు సరిపోను యూరియా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సదాశివపేటలో ఘనంగా జగ్గారెడ్డి జన్మదిన వేడుకలు




**సదాశివపేట, జూలై7 (జనంసాక్షి):** సదాశివపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పట్టణ అధ్యక్షుడు పట్లూరి నాగరాజు గౌడ్ నేతృత్వంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జగ్గారెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కాంగ్రెస్ నాయ కులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, మున్సిపల్ కౌన్సిలర్ లు పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్, శంకర్ గౌడ్,అరుణ్ కుమార్,నర్సింలు, షాజీ, దుబాయ్ వాజీద్, పాత దొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి, బిట్ల నికిత ప్రేమ్, భరత్, వాజిద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కో ఆప్షన్స్ సభ్యులు రహమత్, వాజిద్, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్,మాజీ కౌన్సిలర్ రాయపాడు రమేష్,నాయకులు కోడూరి శరత్, అంజి,తుకారాం, ప్రశాంత్ గౌడ్,ఖలీల్, కల్యాణ్ రాజ్, ప్రసాద్ గౌడ్, తన్వీర్,విజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైత్రి ల్యాబ్స్ కార్మికుడి మృతి.. కుటుంబానికి రూ.80 లక్షల పరిహార చెక్కు

**- సీఐటీయూ ఆధ్వర్యంలో యాజమాన్యం నుంచి అందజేత.. కుటుంబ సభ్యుల ఆవేదన**



**గుమ్మడిదల, జూలై 7 (జనంసాక్షి):** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని మైత్రి ల్యాబ్స్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న ఓ కార్మికుడు ల్యాబ్‌లో విషపూరిత ఫ్యూమ్స్ పీల్చుకోవడంతో అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే పరిశ్రమ యాజమాన్యం కార్మికుడిని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించింది. అనంతరం పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు కే.రాజయ్య ప్రత్యేక చొరవ తీసుకుని పరిశ్రమ యాజమాన్యంతో పలుమార్లు చర్చలు జరిపారు. మృతుడి కుటుంబానికి తగిన పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, మృతుడి తల్లికి పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. చర్చల అనంతరం పరిశ్రమ యాజమాన్యం కుటుంబానికి రూ.80 లక్షల పరిహారం అందించేందుకు అంగీకరించింది. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు కే. రాజయ్య, నాగభూషణం, కమ్మరి రవీందర్ చారి, శ్రీధర్ రావు సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులు సీహెచ్ నాగ రాకేష్, ఏకే రాంప్రసాద్, ఎన్. శ్రీనివాసరావు, పి.కుమార్, ఈ. శ్రీనివాస్ రెడ్డి, ఎన్. బాలకృష్ణ మృతుడి కుటుంబ సభ్యులకు రూ.80 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి తల్లి గడ్డమీది నిర్మల తన కుమారుడిని కోల్పోయిన దుఃఖంలో కన్నీరుమున్నీరయ్యారు. మృతుడి సోదరి గడ్డమీది మౌనిక, కుటుంబ సభ్యులు, సీఐటీయూ నాయకులు, పరిశ్రమ ప్రతినిధులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభకు భారిగా తరలిరండి

**- జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేశం**



**సంగారెడ్డి, జూలై 7(జనంసాక్షి):** ఈనెల 9న జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని టీఎన్జీవోస్ హాల్లో నిర్వహించనున్న టియుడబ్ల్యూజే (ఐజేయు) సంగారెడ్డి జిల్లా మహాసభకు జిల్లాలోని జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేశం పిలుపునిచ్చారు. మంగళవారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టుల హక్కుల సాధన కోసం జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఆరోగ్య కార్డులు, గుర్తింపు కార్డుల మంజూరు, ఉద్యోగ భద్రత తదితర సమస్యలపై చర్చించి ప్రభుత్వ దృష్టికి రాష్ట్ర నాయకులు తీసుకెళ్లను ఉన్నట్లు తెలిపారు. జిల్లా మహాసభకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. పైసల్ హాజరుకానున్నట్ల తెలిపారు. గత రెండు మూడు రోజులుగా సంఘ జిల్లా అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మహాసభకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

9న జరిగే మహాసభకు సంగారెడ్డి జిల్లాలోని సుమారు 600 మంది జర్నలిస్టులు హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులు సమయానికి సంగారెడ్డిలోని టీఎన్జీవోస్ హాల్లోకి చేరుకోవాలని కోరారు.

## ఘనంగా దండు మారెమ్మ జాతర ఉత్సవాలు

**- అమ్మవారిని దర్శించుకున్న మంత్రి వాకిటి శ్రీహరి**



**మక్తల్, జూలై 07 (జనంసాక్షి):** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని దండు గ్రామం లో గ్రామదేవత శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సోమ వారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక,పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మంత్రి వాకిటి శ్రీహరిని శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ రవికుమార్, కాంగ్రెస్ నాయకులు వాకిటి హన్మంతు, వాకిటి శ్యామ్, ఆలయ కమిటీ సభ్యులు టప్ప కృష్ణ, బసంత్ సింగ్, వెంకట్ రెడ్డి, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారం కారణంగా యువకుడు ఆత్మహత్య

**- తల్లి చెన్నమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు**

**రేవల్లి, జూలై 07 (జనంసాక్షి):** ప్రేమ విషయంలో మనస్థాపం చెందిన ఓ యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చెన్నారం గ్రామంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... చెన్నారం గ్రామానికి చెందిన మొగిలి స్వామి తండ్రి లేట్ కర్రెన్న, వయస్సు 34 సం.లు, కులం: బోయ, వృత్తి: కూలి అనే వ్యక్తి సోమవారం ఉదయం 05 గంటల సమయంలో గ్రామపంచాయతీ దగ్గర ఉన్న గుల్మోరా చెట్టుకు తాడుతో ఉరివేసుకొని చనిపోయాడు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. స్వామి తల్లి చెన్నమ్మ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ రామచంద్రయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### సాంఘిక సంక్షేమ

## గురుకులాల్లో పార్ట్‌టైం పోస్టుల డెమోలు వాయిదా

**సంగారెడ్డి, జూలై 7(జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో పార్ట్‌టైం జూనియర్ అధ్యాపకులు, పీజీటీలు, టీజీటీలు, ఇతర పోస్టుల భర్తీ కోసం ఈ నెల 8న నిర్వహించాల్సిన డెమోలను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు జిల్లా సమన్వయ అధికారి కల్పన తెలిపారు.

హైదరాబాద్‌లోని గురుకులాల కార్యదర్శి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. డెమోల నిర్వహణకు సంబంధించిన కొత్త తేదీని సంస్థ త్వరలో అధికారికంగా ప్రకటిస్తుందని పేర్కొన్నారు.

## నానో లిక్విడ్ డిఏపితో విత్తన శుద్ధి

**- తక్కువ ఖర్చు... ఎక్కువ ప్రయోజనం : ఏంఎఒ రేష్మా రెడ్డి**



**గుండుమాల్ జూలై 7 (జనంసాక్షి):** పంటలు దిగుబడి గణనీయంగా పెరగాలన్నా, ఉత్పత్తులు నాణ్యంగా రావాలన్న గుళికల రూపంలో ఉన్న డిఏపి (డ్రై అమోనియం పాస్ఫేట్)తో విత్తన శుద్ధి పై క్షేత్ర ప్రదర్శన మంగళవారం నిర్వహించారు. గుండుమాల్ మండల శివారు లో అదే గ్రామానికి చెందిన నర్సప్ప అనే రైతు పొలంలో మండల వ్యవసాయ అధికారి రేష్మ రెడ్డి ఆధ్వర్యంలో నానో లిక్విడ్ డిఏపితో విత్తన శుద్ధిపై అవగాహన కార్యక్రమం గురించి మాట్లాడుతూ విత్తన శుద్ధి 3-5 మీ.లీ నానో లిక్విడ్ డిఏపిని తగినంత నీటిలో కలిపి, 20-30 నిమిషాల పాటు నానబెట్టి, నీడలో ఆరబెట్టి విత్తనాలను వేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రైతులు మేతాదుకు మించి నీటిని కుమ్మరించడం వల్ల నేలలో భాస్వరం నిల్వలు పెరగడంతో పాటు నీరు, వాయుకాలుష్యం ఎక్కువై అనర్థాలకు దారితీస్తుంది. బస్తాల భాద తప్పించి జేబులో పెటుకొని కూడా పంట పొలాల వద్దకు తీసుకెళ్లి పిచికారి చేసుకోవచ్చు, ఎలాంటి పర్యావరణ సమస్యలు ఉండవని, పొలంలో నేరుగా ఆకులపై పడి తొందరగా పని చేసే విధంగా రూపొందించిన నానో లిక్విడ్ డిఏపి బాటిల్స్ వల్ల రైతులకు ఖర్చు తగ్గడమే గాక ఆర్థికంగా ఎక్కువ లాభం చేకూరనున్నది. గుళికల బస్తా పని చేయాలంటే 10 నుండి 12 రోజులు సమయము పడుతుంది. అదే ద్రవరూప డిఏపి అయితే కేవలం 3 నుండి 5 రోజుల్లో పని ప్రారంభిస్తుందని, ఈ ద్రవరూప డిఏపిలో 8 శాతం నత్రజని, 16 శాతం భాస్వరం మిళితమై ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఏఈఓ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్‌కు రామచంద్రపురం సమస్యల వినతి..



**రామచంద్రాపురం, జూలై 7 (జనంసాక్షి):** రామచంద్రపురం డివిజన్‌లో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీజనను కలిసి సమస్యలు వివరించగా, జోనల్ కమిషనర్‌ను కలిసి పూర్తి వివరాలు తెలియజేయాలని సూచించిన నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. డివిజన్‌లోని వివిధ కాలనీల్లో ఉన్న మౌలిక వసతుల సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వినతిపై స్పందించిన జోనల్ కమిషనర్ సంబంధిత ఇంజినీరింగ్ విభాగ అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి, సమస్యలను అత్యవసరంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. మాజీ కార్పొరేటర్ సూచించిన ప్రాంతాలను వెంటనే సందర్శించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అవసరమైన నిధుల మంజూరు విషయమై కమిషనర్‌తో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పుష్పనగేష్ తెలిపారు.

## బోయపల్లి అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా...

**- శిక్షణ ఫౌండేషన్ లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ కార్యక్రమం పరిశీలన**



**మహబూబ్ నగర్ ప్రతినిధి, జూలై 07(జనంసాక్షి):** మహబూబ్‌నగర్ లోని బోయపల్లి అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను సందర్శించి, శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమలు చేయబోతున్న ప్రీ-లిటరసీ, ప్రీ-న్యూమరసీ ఆధారిత బేసిక్ లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధులు కార్యక్రమం వివరాలను కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా 50 అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిక చేసి, చిన్నారుల్లో ప్రీ-లిటరసీ, ప్రీ-న్యూమరసీ, మోటార్ స్కిల్స్ అభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీలకు ట్యాబ్‌లు, బ్లూటూత్ స్పీకర్లు, టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ స్టేషనరీతో పాటు సిబ్బందికి శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రియదర్శిని' పాఠ్యాంశాలకు అనుగుణంగా 'శిశు వికాసన' పేరుతో ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించి, అందులో అవసరమైన ఆడియో కంటెంట్‌ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతిరోజూ నిర్వహించాల్సిన బోధనా కార్యక్రమాలు యాప్‌లో ఉండటంతో, వాటి ద్వారా చిన్నారులకు సులభంగా బోధన అందించవచ్చని వివరించారు. పాఠశాలల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఫ్లీచీ) మెరుగుదలకు 'ప్రేరణ ఫ్లీచీ' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల హాజరు, తరగతి కార్యకలాపాల్లో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు స్టార్ అవార్డులు, బ్యాడ్జ్‌లు, గ్రూప్ యాక్టివిటీలు, బాధ్యతల కేటాయింపు వంటి విధానాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే విద్యార్థుల అభ్యాస పురోగతిని అంచనా వేసేందుకు పిక్టోరియల్ ప్రోగ్రెస్ కార్డులు, తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులకు సంబంధించిన ఫౌండేషనల్ లెర్నింగ్ పుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు.

ఆశ్రేయ హస్త ట్రస్టు దాతల మద్దతు తో శిక్షణ ఫౌండేషన్ అమలు చేయబోతున్న ఈ కార్యక్రమం 2026 నుండి 2029 వరకు 3 సంవత్సరాల పాటు పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, కార్యక్రమం వల్ల పిల్లల అభ్యాసంలో మెరుగైన ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. అవసరమైన అనుమతులు మంజూరు చేస్తామని, ఒకటి లేదా రెండు నెలల తర్వాత కార్యక్రమం పురోగతిని ప్రజలకు తెలియజేసే విధంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. శిక్షణ ఫౌండేషన్ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం, ఎం.ఈ.ఓ లక్ష్మన్ సింగ్, శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధులు, కాశీనాథ్ సీనియర్ ఆపరేషన్ మేనేజర్, యాదప్ప జిల్లా మేనేజర్, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్య విధానంలో మార్పులు తీసుకురావాలి

**- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి సి.పి.ఎం.**

**అమరచింత (జనంసాక్షి):** మండలంలోని చిన్నకడుమూర్ గ్రామంలో జిల్లా పరిషత్ అలాగే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి. వెంకటేష్ మండల కార్యదర్శివర్గ సభ్యులు టీ. రాఘవేంద్ర మాట్లాడుతూ హై స్కూల్ మొత్తం 105 మంది విద్యార్థులు ఉన్నారని అలాగే ప్రైమరీ స్కూల్ లో 55 మంది విద్యార్థులు ఉన్న వాళ్లకు ఒకటే బిల్డింగ్ లో చదువుతున్నారని హై స్కూల్ లో టీచర్ పోస్టులుఇద్దరు(తెలుగు, హిందీ )ఖాళీగా ఉన్నాయని మరియు ప్రైమరీ స్కూల్ కు కూడా ఒక టీచర్ కావాలని స్కూల్ విద్యార్థులకు రూమ్స్ లేక బయట కూర్చుని చదువుకుంటున్నారని వెంటనే నూతన భవనానికి అదనంగా రూమ్స్ కట్టి కొత్త భవనం ప్రారంభించాలని డిమాండ్ చేసారు. ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ లేక స్కూలుకు కాంపౌండ్ వాల్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాత్రూమ్స్ లేక విద్యార్థులు బయటకు వెళ్లే దుస్థితి ఎర్పడింది కనుక ప్రభుత్వ స్కూల్స్ పై అధికారులు దృష్టి సారించి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చంటి ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

### రాజాపూర్

## గ్రామ నిధుల వివరాలు కోరిన వార్డు సభ్యులు



**రాజాపూర్, జులై7 (జనంసాక్షి):** రాజాపూర్ గ్రామపంచాయతీలో వీనూత్న సంఘటన చోటుచేసుకుంది. గ్రామపంచాయతీ వార్డు సభ్యులు 12మంది మూకుమ్మడిగా పంచాయతీ కార్యదర్శికి జనవరి 2026నుండి ఎప్రిల్ 2026 వరకు గ్రామపంచాయతీ కి వచ్చిన నిధులు , ఖర్చుల వివరాలు తెలుపమని వినతి పత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే మంగళవారం జరిగిన పంచా యతీ పాలకవర్గం సమావేశానికి వార్డు సభ్యులు 12మంది గైర్హాజరు అయ్యా రని సమాచారం .సర్పంచ్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని అందుకే ఇలా జరిగిందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒక గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మూకుమ్మడిగా నిధుల వివరాలు అడగడం పంచాయతీరాజ్ వ్యవస్థ లో మొదటి సంఘటన ఉండొచ్చు అని విశ్లేషకులు అభిప్రాయం.

# 106 కేసుల్లో నిందితుడైన దొంగ అరెస్ట్

**- భారీగా బంగారం, వెండి స్వాధీనం**
**- వివరాలు వెల్లడించిన ఎస్పీ పారితోష్ పంకజ్**





**సంగారెడ్డి బ్యూరో, జూలై 7(జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా సీసీఎస్ పోలీసులు, గుమ్మడిదల పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో మొత్తం 106 కేసుల్లో నిందితుడిగా ఉన్న అలవాటు ఇంటి దొంగ కోటపల్లి చంద్ర అలియాస్ శేఖర్‌ను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 22.5 తులాల బంగారు ఆభరణాలు, 60 తులాల వెండి ఆభరణాలు, రూ.25 వేల నగదును స్వాధీనం చేసుకుని న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వివరాలు వెల్లడించారు.. నిందితుడిపై 80 పాత కేసులు, గత ఎనిమిది నెలల్లో 26 కొత్త కేసులు నమోదైనట్లు తెలిపారు. 2007 నుంచి ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న అతడు హైదరాబాద్, సంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లో నేరాలకు పాల్పడ్డాడని తెలిపారు. ఇప్పటికే 19 సార్లు రిమాండ్‌కు వెళ్ళి, 25కు పైగా కేసుల్లో శిక్షలు అనుభవించినప్పటికీ నేరప్రవర్తనలో మార్పు రాలేదన్నారు.

2024లో అరెస్టై సుమారు 14 నెలలు జైలులో ఉన్న నిందితుడు 2025 అక్టోబరులో బెయిల్‌పై విడుదలైన మూడు రోజుల్లోనే మళ్లీ దొంగతనాలు ప్రారంభించినట్లు వెల్లడించారు. తాళం వేసి ఉన్న ఇళ్లు, ఒంటరిగా ఉన్న గృహాలను లక్ష్యంగా ఎంచుకుని వెనుకవైపు నుంచి చొరబడి బంగారం, వెండి ఆభరణాలు, విలువైన వస్తువులు దొంగిలించి విక్రయించడం లేదా తాకట్టు పెట్టి డబ్బు సంపాదించేవాడని తెలిపారు.

మియాపూర్, దుండిగల్, గుమ్మడిదల, హత్నూర, పోచారం, మేడిపల్లి, పటాన్‌చెరు, అబ్దుల్లాపూర్‌మెట్, బొల్లారం, వనస్థలిపురం, జీనోమ్ వ్యాలీ, శామీర్‌పేట్, కీసర తదితర పోలీస్‌స్టేషన్ పరిధుల్లో అతడు వరుస చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా బొంతపల్లి గ్రామ కమాన్ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతని వద్ద నుంచి బంగారం, వెండి ఆభరణాలు, నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన సీసీఎస్ అధికారులు, గుమ్మడిదల పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు. పటాన్‌చెరు ఉపవిభాగం పోలీసు అధికారి ప్రభాకర్ పర్యవేక్షణలో సంయుక్త బృందం సమర్థవంతంగా పనిచేసి కేసును ఛేదించిందని ఎస్పీ పేర్కొన్నారు.

## రెండు మూడు ఏళ్లుగా
# గుంతల కంప - మాసన్‌పల్లి నుంచి కల్హేర్ రోడ్డు దుస్థితి



**కల్హేర్, జూలై 07 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం మాసన్‌పల్లి నుంచి కల్హేర్ వరకు వెళ్లే ప్రధాన గ్రామీణ రోడ్డు గత రెండు, మూడు సంవత్సరాలుగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. వర్షం పడగానే రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి మురికి నీరు నిలిచిపోతోంది. ఈ రోడ్డు దుస్థితిపై స్థానికులు, విలేకరులు గతంలో ఎన్నిసార్లు పేపర్లలో వార్తలు రాసినా, పంచాయతీరాజ్ అధికారులకు వినతులు ఇచ్చినా ఫలితం లేదు. "అధికారుల కళ్లు తెరిపించేందుకు ప్రజల ప్రాణాలు పోవాలా?" అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంతల్లో బైక్‌లు పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. మాసన్‌పల్లి, కల్హేర్ మధ్య తిరిగే స్కూల్ పిల్లలు, రైతులు, అంబులెన్స్‌లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లక్షల రూపాయల నిధులు వచ్చాయని చెబుతున్నా రోడ్డు మాత్రం "ఎప్పుడు వేస్తారో" అనే ప్రశ్నగానే మిగిలిపోయింది. గ్రామస్తులు హెచ్చరిస్తూ, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పునర్నిర్మాణం చేయకపోతే కలెక్టరేట్ ముట్టడితో పాటు రాస్తారోకోకు దిగుతామని తెలిపారు.

# రోడ్డుపై పడిన చెట్టు కొమ్మలను తొలగించిన పోలీసులు

**- వెంటనే స్పందించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు...**
**- ప్రమాదాలు నివారించిన పోలీసు సిబ్బంది...**




**చిలప్ చేడ్, 7జూలై (జనంసాక్షి):** మండలంలో మంగళవారం నాడు ఉదయంపూట వీచిన ఈదురు గాలులకు రోడ్డుపై పెద్ద చెట్టు కొమ్మలు విరిగి పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న వెంటనే చిలప్ చేడ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాక్టర్ సహాయంతో రోడ్డుపై పడిన చెట్టు కొమ్మలను వెంటనే తొలగించారు. దీంతో ట్రాఫిక్‌ను సజావుగా పునరుద్ధరించారు. పోలీసుల సత్వర స్పందనతో ట్రాఫిక్ జామ్‌తో పాటు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించగలిగారు. ప్రజల భద్రత, రహదారులపై సజావుగా రాకపోకలు సాగేందుకు పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు.

# ఎస్ఐఆర్‌లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలి

**- వెల్దండ గ్రామ సర్పంచ్ : మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**



**వెల్దండ, జూలై 07 (జనంసాక్షి):** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పై అధికారులు ప్రతి ఇంటికీ వెళ్లి అర్హులందరినీ జాబితాలో చేర్చాలని వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ సూచించారు. నా ఓటు-నా హక్కు అంటూ ఎస్ఐఆర్‌లో పాల్గొనాలని మంగళవారం ఒక ప్రకటనలో ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖచ్చితమైన ఓటరు జాబితా లేకుంటే ప్రజాస్వామ్యం బలపడదని వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రతి ఇంటికీ చేరి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చాలని, ఎవరూ మిగిలిపోవద్దని అధికారులను కోరారు. ఓటర్లకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు తీరుస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు బాధ్యతగా పని చేయాలని, బలమైన ప్రజాస్వామ్యానికి ప్రతి ఓటు విలువైనదేని ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే ఖచ్చితమైన ఓటరు జాబితా అవసరమని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం, వివరాలను సరిచేసుకోవడం, కొత్త ఓటర్లను చేర్చడం మనందరి బాధ్యత అని తెలిపారు.

# గాలి వానతో విరిగిపడిన విద్యుత్ స్తంభం







**అయిజ, జూన్ 07 (జనంసాక్షి):** అయిజ మండలం సింద నూరు గ్రామంలో ఈ దురుగాలులకు విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. గాలి తీవ్రతకు స్తంభాలు విరిగి రోడ్డుపై పడడంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తీగలు తెగిపడడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

గ్రామ సర్పంచ్ ఇంద్రసేన గౌడ్, విద్యుత్ అధికారులతో మాట్లాడి, సమస్యలు తెలియజేశారు. గ్రామ సమస్యల పట్ల స్పందించి సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

# జడ్చర్లలో విద్యుత్ కోతల మోత

**- అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం**




**జడ్చర్ల, జూలై 7 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు విద్యుత్ రాకపోకలతో వినియోగదారులు సతమతమయ్యారు. మున్సిపాలిటీ పరిధిలో రోజువారీ పనులకు ఆటంకం కలగడమే కాకుండా, విద్యుత్ పలుమార్లు వస్తూ పోతూ ఉండటంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరాలో అస్థిరత వల్ల గృహావసరాలకు, చిన్న తరహా వ్యాపారాలకు తీవ్ర అంతరాయం కలిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల విద్యుత్ కోతలు, నాన్-స్టాప్ ట్రిప్పింగ్‌లతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పరిస్థితిలో మార్పు రావడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖాధికారులు స్పందించి, తక్షణమే విద్యుత్ కోతలను నివారించి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

**మల్లకల్,జూలై 7(జనంసాక్షి):** మండల పరిధిలోనిఉలిగేపల్లి గ్రామానికి చెందిన కురువ సుజాత(30)సంవత్సరాలు మృతురాలకు ముగ్గురు పిల్లలు పుడుతూ చనిపోతా ఉంటే తన ఇంటిలో వంట చేసుకుంటూ మనస్తాపంతో ఒంటిపై పెట్రోల్ పోసుకుని అంటించుకొనగా ఆమె తమ్ముడు బంధువులు చూసి వెంటనే ఆర్పడానికి పోగావారు కూడా చేతులు ముఖముకు గాయాలయ్యాయి.వెంటనే ఆమెను గద్వాల ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకొని పోగా అక్కడ గద్వాల డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మంగళవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించారు.

## డిగ్రీ కళాశాలలో
# 200 మంది విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ




**నాగర్ కర్నూల్, జూలై 7 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న 200 మంది విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ మదన్‌మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న ప్రతి విద్యార్థికి తోడ్పాటుగా దాతల సహకారంతో ఉపయోగకరమైన నోట్‌బుక్స్ అందజేయడం జరిగిందన్నారు. అన్ని దానాల్లో విద్యాదానం అత్యంత గొప్పదని పేర్కొంటూ, ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి, తల్లిదండ్రులతో పాటు కళాశాలకు కూడా మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో మొహమ్మద్ ఇర్ఫాన్, అధ్యాపకులు అంజయ్య, వనిత, ఉమాదేవి, కోదండరాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా యాప్‌తో రైతులకు చుక్కలు..?

**- స్మార్ట్ ఫోన్ లేక బుకింగ్ చేయలేక రైతుల అవస్థలు**
**- పట్టా సమస్యలతో యూరియాకు దూరమవుతున్న సాగుదారులు**
**- చేతిలో భూమి.. రికార్డుల్లో లేక ఎరువులకు నోచని రైతులు...**
**- కొల్చారం మండలంలో యూరియా యాప్‌తో రైతుల అసంతృప్తి**
**- పంటల కోసం పరుగులు.. యూరియా కోసం నిరీక్షణ**

**కొల్చారం, జులై 07(జనంసాక్షి):** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు సకాలంలో యూరియా అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ కొల్చారం మండల రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనులు ఊపందుకున్న సమయంలో యాప్ ద్వారా మాత్రమే బుకింగ్ తప్పనిసరి చేయడంతో చాలామంది రైతులు యూరియా పొందలేక ఆందోళన చెందుతున్నారు. మండలంలోని అనేక గ్రామాల్లో ఇప్పటికీ పలువురు రైతుల వద్ద స్మార్ట్ ఫోన్లు లేవు. సాధారణ ఫోన్లు మాత్రమే ఉపయోగిస్తున్న రైతులు యాప్లో బుకింగ్ చేసుకునే అవకాశం లేక ఎరువుల కోసం ఇతరులపై ఆధారపడాల్సి వస్తోందని చెబుతున్నారు. స్మార్ట్‌ఫోన్ ఉన్న రైతుల్లోనూ వృద్ధులకు యాప్ వినియోగంపై అవగాహన లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోవైపు, భూమి ఉన్నప్పటికీ పట్టాదారు పాసుబుక్ లేని రైతులు యాప్లో నమోదు కాకపోవడంతో యూరియా పొందలేకపోతున్నారు. కొందరు రైతులకు కొంత భూమితే పట్టా ఉండగా, మిగిలిన భూమి సాగు చేస్తున్నప్పటికీ రికార్డుల్లో నమోదు లేకపోవడంతో ఆ భూమికి అవసరమైన యూరియా అందడం లేదని రైతులు వాపోతున్నారు. యాప్లో ఓటీపీ అలస్యం, సర్వర్ సమస్యలు, బుకింగ్ ప్రక్రియ పూర్తికాకపోవడం వంటి సాంకేతిక సమస్యలు కూడా రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఎరువుల కోసం గంటల తరబడి ప్రయత్నించినా బుకింగ్ పూర్తి కావడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్లో పత్తి, వరి, మిర్చి తదితర పంటలకు యూరియా అత్యంత అవసరమని, ఎరువుల పంపిణీలో ఆలస్యం జరిగితే వంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులుచెబుతున్నారు.

**స్మార్ట్‌ఫోన్ లేక బుకింగ్ కష్టమే....**

కొల్చారం మండలంలోని చాలా గ్రామాల్లో ఇప్పటికీ చిన్న సన్నకారు రైతులు సాధారణ మొబైల్ ఫోన్లనే ఉపయోగిస్తున్నారు. యాప్ ద్వారా బుకింగ్ చేయాలంటే స్మార్ట్‌ఫోన్ తప్పనిసరి కావడంతో వారు ఇతరుల సహాయం తీసుకోవాల్సి వస్తోంది. స్మార్ట్‌ఫోన్ ఉన్నా యాప్ వినియోగంపై అవగాహన లేక చాలామంది వృద్ధ రైతులు బుకింగ్ చేయలేకపోతున్నారు.

**పట్టా లేకపోతే యూరియా దొరకదా..?**

చాలామంది రైతులు ఏళ్లుగా సాగు చేస్తున్న భూములకు పూర్తి స్థాయి పట్టాలు లేవు. కొందరికి కొంత భూమికే పట్టా ఉండగా, మిగిలి భూమి రికార్డుల్లో నమోదు కాలేదు. దీంతో యాప్లో పూర్తి విస్తీనా నమోదు కాక అవసరమైన మేరకు యూరియా లభించడం లేదా రైతులు వాపోతున్నారు. నిజంగా సాగు చేస్తున్న రైతులు కేవడా రికార్డుల సమస్యల కారణంగా నష్టపోతున్నారని అంటున్నారు.

**యూరియా యాప్ తొలగించాలి రైతుల డిమాండ్....**

వ్యవసాయ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా యూరియా బుకింగ్ యాప్ను వెంటనే రద్దు చేసి, రైతులకు నేరుగా యూరియ అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు డిమా చేశారు.యూరియా బుకింగ్ కోసం యాప్ను తప్పనిసరి చేయడం వల్ల సర సమస్యలు, సాంకేతిక లోపాలు, బుకింగ్ ఆలస్యం వంటి ఇబ్బంది ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి ఎదువులు అందక వ్యవసాయ పనులు దెబ్బతింటున్నాయని తెలిపారు. రైతులందరికీ ఎలాంటి ఇబ్బంద లేకుండా అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో నేరుగా యూరియ విక్రయాలు నిర్వహించాలని, అవసరమైన మేరకు యూరియా నిల్వా అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని యూరియా యాప్ను తొలగించి సరళమైన విధానంలో ఎరువులు పంపిణీ చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

# జననేత జగ్గన్న, జయ రెడ్డిల జన్మదిన వేడుకలు

**- రక్తదాన శిబిరం కార్యక్రమం, కేక్ కటింగ్**
**- జగ్గన్న అభిమానుల్లో ఆనందోత్సవాలు**
**- ఆటపాటలు కళాకారుల డప్పు విన్యాసాలు**









**సంగారెడ్డి జూలై 7 (జనంసాక్షి):** సంగారెడ్డి అంటే జగ్గారెడ్డి జగ్గారెడ్డి అంటే సంగారెడ్డి అనే బిరుదున్న ఏకైక వ్యక్తిగా పేరు ప్రతిష్టలు పెంచుకున్న జగ్గారెడ్డి కి జన్మదిన వేడుకలను సంగారెడ్డి పట్టణంలో మంగళవారం

కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంగరంగ వైభవంగా రక్తదాన శిబిరం అనేక కార్యక్రమాలు నిర్వహించారు ఒకే రోజు జన హృదయ నేత జగ్గారెడ్డి ఆయన కుమార్తె జయరెడ్డి ల జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తండోప తండాలుగా తరలివచ్చి జగ్గారెడ్డి, జయరెడ్డి లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డప్పు విన్యాసాలు ఆటపాటలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి

**ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ...**

జన్మదిన వేడుకలు వచ్చిన అభిమానులకు యువతకు మంచి మెసేజ్ అందించారు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి పనికి దగ్గరకండి అని అన్నారు , మద్యం వదిలి, మంచిని ఎంచుకోవాలని సూచించారు, తోపాజి అనంత కిషన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీహరి ఆధ్వర్యంలో రక్తదాన శిబిర కార్యక్రమం నిర్వహించారు అభిమానులు రక్తదానం చేసేందుకు భారీ సంఖ్యలో ముందుకు వచ్చారు. ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జగ్గారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు భార్య నిర్మల జగ్గారెడ్డి కుమారుడు భరత్ సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోపాజీ అనంత కిషన్, మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్ కుమార్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఈనెల 8న మంత్రి జిల్లా పర్యటన

**గద్వాల నడిగడ్డ,జులై 7 (జనంసాక్షి);**



ధరూర్ మండలం ర్యాలంపాడు పునరావాస కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాకు వస్తున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు మంత్రి ర్యాలంపాడు చేరుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ద

# మహిళా సమైక్య భవనానికి భూమి పూజ



**నారాయణపేట, జూలై 8(జనంసాక్షి):** నారాయణపేట మండయులం పేరపల్ల కింది తండాలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుంభం శివ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పెర పల్ల కింది తండాలో సర్పంచ్ సోనా బాయ్ సురేష్ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య భవన్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ శరణప, గ్రామ పంచాయతీ సెక్రటరీ రాకేష్ సీసీ వసంత మేడం గారు గ్రామ మహిళా సంఘం అధ్యక్షులారు దేవుల బాయి,గ్రామ మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలు పంపిణీ

**- వ్యవసాయ అధికారి దీప్తి**



**ఉర్కొండ, జూలై 07, (జనంసాక్షి)** ; ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అండగా నిలిచేందుకు ఉర్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉచిత పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమం మంగళవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారి దీప్తి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన పత్తి విత్తనాలను ఉచితంగా అందిస్తోంది. రైతులు సకాలంలో విత్తనాలు వేసి, అధిక దిగుబడులు సాధించేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు.

విత్తనాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల యాజమాన్యం, చీడ పీడల నివారణ చర్యలపై రైతులకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ పాషా, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.